# వాస్తవం
డెయిలీ.కామ్

ఉన్నది ఉన్నట్లుగా

డిజిటల్ పత్రిక

మంగళవారం
13.01.2026

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి(కె.ఆర్)






## విలేకర్లు కావలెను

సీనియర్ జర్నలిస్ట్
మానసాని కృష్ణా రెడ్డి
సంపాదకత్వం,సారథ్యంలో
నీతిని వీడకుండా
నిజాన్ని కప్పిపుచ్చకుండా
ఉన్నది ఉన్నట్లుగా
5యేండ్లుగా
నిరాటకంగా వెలువడుతూ
రెండు తెలుగు రాష్ట్రాల్లో
అశేష పాఠకాదరణ పొందిన
నిఖార్సయిన
తెలుగు డిజిటల్ దినపత్రిక
వాస్తవం మీడియాకు
ఖాళీల మేర విలేకర్లు కావలెను



వాస్తవం
ఉన్నది ఉన్నట్లుగా

2025-12-27
https://www.vasthavam.com/

అదుపులేని విమర్శలు

అనవసర శపథాలు

సీఎం నోటి నుంచి ఆ మాటలా?

సీఎం రేవంత్ రెడ్డి నోటి నుంచి తీవ్రమైన భాష రావడం దురదృష్టకరం. ఆలాగా కొడంగల్ వేదిక మీద నుంచి కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావుల మీద సీఎం రేవంత్ రెడ్డి వాడిన తీవ్ర పదజాలంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

2

- బీఆర్ఎస్‌కు పడింది కామానే..
- అధికారపక్షానికి ప్రధాన ప్రత్యామ్నాయం కారే
- కారు,కమలం కలిసే ఛాన్స్?
- హామీల అమలుతోనే రేవంత్‌కు భవిష్యత్
- జనంలో చాపకింద నీరులా సర్కార్ వ్యతిరేకత
- క్షేత్రస్థాయిలో ఉన్న నిజం అదే
- అదుపులేని విమర్శలతో అనర్థమే

సీఎం రేవంత్ రెడ్డి తన ప్రతిష్ఠను తనే తగ్గించుకునేవిధంగా మాట్లాడుతున్నారు. తరచూ ఆయన మాజీ సీఎం కేసీఆర్ మీద వాడుతున్న భాష పూర్తిగా అభ్యంతరకరంగా ఉంటోంది. రేవంత్ రెడ్డి ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు వాడిన భాషనే సీఎం అయిన తర్వాత కూడా కొనసాగిస్తుండటం గమనార్హం. సీఎం హోదాలో ఉన్న వ్యక్తి నుంచి వచ్చే ప్రతీ మాటను ప్రజలు సీరియస్‌గా తీసుకుంటారు.

కె.ఆర్ ఉన్నమాట

వివరాలకు..
9618616110
8074124190


# వాస్తవం
డెయిలీ.ఇన్

ఉన్నది ఉన్నట్లుగా

డిజిటల్ పత్రిక

# స్వామి వివేకానంద ఘన జయంతి వేడుకలు



## నివాళులర్పించిన జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)

సమీకృత రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కార్యాలయం లో సోమవారం స్వామి వివేకానంద జయంతి వేడుకలు నిర్వహించారు. జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలను నిర్వహించగా, రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా వివేకానంద చిత్రపటానికి పూల మాలలు వేశారు. ఈకార్యక్రమంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్ డి ఓ లు వెంకటేశ్వర్లు, రాధా బాయి. ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత, డీవైఎస్ఓ రాందాస్, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అగ్రహారం డిగ్రీ కళాశాల సందర్శన





వాస్తవం : వేములవాడ

వేములవాడ అర్బన్ మండలం అగ్రహారం డిగ్రీ కళాశాలను సోమవారం రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జె ఎన్ టి యు వైస్ ఛాన్సలర్ కిషన్ కుమార్ రెడ్డి, రిజిస్టర్ కే వేంటేశ్వర రావు లతో సందర్శించారు. కళాశాలలో విద్యార్థులకు తరగతి గదులు, క్యాంటీన్, వంట గదులను , ల్యాబ్ ను పరిశీలించి, ప్రతి రోజు విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలని, ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని, స్టీల్ వాడకం పెంచాలని సూచించారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు.

# గౌతమి డిగ్రీ కళాశాలలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు

## వివేకానందుని జీవితం ఆదర్శప్రాయం
## గౌతమీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కొండలరావు



వాస్తవం : చర్ల

భారతదేశ ఔన్నత్యాన్ని దశ దిశల చాటిచెప్పిన మహనీయుడు స్వామి వివేకానంద ప్రతి ఒక్క భారతీయునికి ఆదర్శప్రాయుడని గౌతమి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఆకుల కొండలరావు అన్నారు. సోమవారం వివేకానంద జయంతి సందర్భంగా వనవాసి కళ్యాణ పరిషత్ కొమరం భీమ్ విద్యార్థి నిలయంలోని వివేకానందుని విగ్రహానికి పూలమాలలు వేశారు. ముందుగా వనవాసీ ప్రాంత సహ మహిళా ప్రముఖ్ పెద్దాడ ఆశాలత జ్యోతి ప్రజ్వలన చేసారు. ఈ సందర్భంగా కొండలరావు మాట్లాడుతూ గొప్పతత్వవేత్తలు, ఆధ్యాత్మిక నాయకులలో ఒకరైన వివేకానందుని స్మరించుకోవడం ఆనందదాయకం అన్నారు. రామకృష్ణ పరమహంస శిష్యునిగా వేదాంత యోగతత్వ శాస్త్రములతో సమాజంపై అత్యంత ప్రభావం కలిగిన ఒక ప్రత్యేక ఆధ్యాత్మిక నాయకుడు వివేకానందుడని పేర్కొన్నారు. దేశాన్ని జాగృతం చేయడమే కాకుండా అమెరికా, ఇంగ్లాండ్ లలో యోగ వేద శాస్త్రములను తన ఉపన్యాసాలు, వాదనల ద్వారా పరిచయం చేసి భారతదేశ గొప్పతనాన్ని విదేశాలలో చాటిన మహనీయులన్నారు. ఆయన వాగ్దాటికి మంత్ర ముగ్ధులైన అమెరికా ప్రజానీకం బ్రహ్మారథం పట్టిన విషయాన్ని గుర్తు చేశారు. పాశ్చాత్య దేశాలలోకి అడుగుపెట్టిన మొట్టమొదటి హిందూ సన్యాసి అయిన వివేకానందుడు చేసిన ప్రసంగాలు భారతదేశంతో పాటు ఇతర దేశాలను సైతం ఉర్రూతలూగించాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురుదేవ్ విద్యాలయంలో ఎనిమిదవ తరగతి చదువుతున్న ఆకుల లిఖిల వివేకానందునిపై చేసిన అనర్గళ ప్రసంగం ఆకట్టుకున్నది. ఈ సందర్భంగా వమవాసీ విద్యార్థి రవ్వా లక్ష్మణ్ వేసిన వివేకానందుని వేషధారణ ఆకట్టుకుంది. కార్యక్రమంలో వనవాసీ కళ్యాణ పరిషత్ జిల్లా కార్యదర్శి కోరం సూర్యనారాయణ, ప్రఖండ ప్రముఖ్ గొంది శోభన్ బాబు, నిలయ కమిటీ కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ, ఉపాధ్యక్షులు గోగికార్ రాంలక్ష్మణ్, సహ కోశాదికారి వేములపల్లి ప్రవీణ్ బాబు, నిలయ ప్రముఖ్ గొంది ప్రసన్నకుమారి, సాగర్, భాణు, మీసాల శ్రీనివాస్, పెద్దాడ సాయి, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



వాస్తవం : జగదేవపూర్

గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలను గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ రజిత పేర్కొన్నారు. సోమవారం జగదేవపూర్ మండలం తిగుల్ గ్రామంలో బాలాజీ న్యూరో గజ్వేల్ వారి సహకారంతో తిగుల్ గ్రామపంచాయతీ ఆవరణలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. శిబిరానికి గ్రామస్తులు అధిక సంఖ్యలో హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రైవేట్ ఆస్పత్రులు నిర్వాహకులు గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం అర్హనీయమన్నారు. ఈ అవకాశాన్ని పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు అశ్విని కరుణాకర్ రెడ్డి, మల్లేశం, అశోక్, లక్ష్మి నరసింహులు, నీరజ కరుణాకర్, ఆంజనేయులు, వైద్యులు వంశీకృష్ణ వర్ధన్ రెడ్డి, నాయకులు భూమయ్య శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి షటిల్ క్యారం క్రీడోత్సవాలు



వాస్తవం : మోత్కూర్

శ్రీ సత్య దేవా ఈవెంట్స్ మోత్కూర్ వాసం వాసు మహేంద్ర సుమంగళి ఫంక్షన్ హాల్ మోత్కూరు నందన సంక్రాంతి పండుగను పురస్కరించుకొని రెండు రోజులు ఆటల పోటీలను నిర్వహించారు ఈ క్రీడలను ప్రారంభించడానికి డాక్టర్ లక్ష్మీ నరసింహ రెడ్డి జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు గుండగోని రామచంద్ర కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు రామన్నపేట సీఐ సి వెంకటేశ్వర్లు ప్రారంభించారు తర్వాత బహుమతి ప్రధానోత్సవానికి ఎస్సై కే సతీష్ మాజీ కౌన్సిలర్ బొడ్డుపల్లి కళ్యాణ్ చక్రవర్తి షటిల్ ఒకటవ నగదు బహుమతి దాత దాచేపల్లి ప్రణీత్ రెండవ నగదు బహుమతి దాత శ్రీ సత్యదేవా ఈవెంట్స్ మోత్కూర్ వాసం వాసు మహేంద్ర మూడవ నగదు బహుమతి దాత మర్రి అనిల్ కుమార్ నాలుగవ నగదు బహుమతి దాత పురుగుల శ్రీనివాస్ యాదవ్ క్యారమ్స్ ఒకటవ నగదు బహుమతి దాత పోచం సూరిబాబు రెండవ నగదు బహుమతి దాత గుండగోని శ్రీనివాస్ గౌడ్ మూడవ నగదు బహుమతి దాత బొడ్డుపల్లి కళ్యాణ్ చక్రవర్తి మాజీ కౌన్సిలర్ నాలుగవ నగదు బహుమతి దాత బాదే లక్ష్మణ్ వర్మ ఈ క్రీడల్లో జిల్లాస్థాయి క్రీడాకారులు పాల్గొని షటిల్ మొదటి బహుమతి గెలుచుకున్నవారు మిర్యాలగూడ విజయ్ అండ్ శశాంక్ టీం పదివేల రూపాయల నగదు బహుమతి మరియు షీల్డ్ గెలుపొందారు రెండో బహుమతి మిర్యాలగూడ సతీష్ అండ్ శ్రీకాంత్ 5000 రూపాయల నగదు బహుమతి షీల్డ్ గెలుపొందారు మూడో బహుమతి జయరాజ్ అండ్ భరత్ సూర్యాపేట 3000 నగదు బహుమతి షీల్డ్ గెలుపొందారు నాలుగో బహుమతి సూర్యాపేట సాయి వెంకట్ 2100 నగదు బహుమతి గెలుపొందారు క్యారమ్స్ మొదటి బహుమతి ఎండి ఆజీ అండ్ జమాల్ మోత్కూర్ పదివేల రూపాయల నగదు షీల్డ్ గెలుపొంది రెండవ బహుమతి మరాటి కిరణ్ అండ్ మహేష్ 5000 రూపాయల నగదు షీల్డ్ గెలుపొందారు మూడవ బహుమతి వాసం వాసు అండ్ ఇంద్రశేఖర్ కూరెళ్ళ 3000 రూపాయల నగదు బహుమతి షీల్డ్ గెలుపొందారు నాలుగో బహుమతి గుండగోని శ్రీనివాస్ అండ్ చాంద్ పాషా మోత్కూర్ 2100 నగదు బహుమతి షీల్డ్ గెలుపొందారు

# దేశాన్ని భ్రష్టు పట్టిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ

### సమగ్రాభివృద్ధికి కృషిచేసిన "గాంధీ" ల కుటుంబమే దేశానికి శ్రీరామరక్ష
### దేశంలో కులాలు మతాల పేరిట రెచ్చగొడుతున్న బిజెపి
### జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూంకుంట అంక్షారెడ్డి



వాస్తవం : గజ్వేల్ ఆర్ సి

కులాలు, మతాలు, ప్రాంతాల వర్గాల పేరిట విభజించి పాలిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ దేశాన్ని భ్రష్టు పట్టిస్తుండగా, భారత్ సమగ్రాభివృద్ధి కోసం గాంధీల కుటుంబమే దేశానికి శ్రీరామరక్షగా నిలుస్తుందని సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు అంక్షారెడ్డి స్పష్టం చేశారు. గజ్వేల్ లో ఏఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకల్లో పాల్గొని మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, ఏఎంసీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, నాచగిరి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ లక్ష్మారెడ్డిలతో కలిసి ఆమె మాట్లాడారు. ఏఐసిసి ప్రధాన కార్యదర్శిగా పార్టీ పటిష్టతకు కృషి చేస్తూనే పార్లమెంట్ సభ్యురాలిగా దీటైన జవాబు చెబుతున్నట్లు తెలిపారు. ముఖ్యంగా దేశం కోసం ప్రాణాలర్పించిన దివంగత ప్రధానిగా ఇందిరాగాంధీ రాజీవ్ గాంధీ సాధన కోసం ప్రాణాలను ఘనంగా పెట్టి పోరాడుతున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ అగ్ర నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీల స్ఫూర్తితో వచ్చే పార్లమెంట్ ఎన్నికల నాటికి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తూ ఢిల్లీలో అధికారమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు ఇప్పటి నుండే ప్రణాళిక బద్ధంగా సాగాలని ఆకాంక్షించారు. స్వాతంత్ర్య ఉద్యమంతో ఎలాంటి సంబంధం లేని బిజెపి గాంధీల చరిత్రను కనుమరుగు చేసే కుట్రలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బహిర్గతం చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం యుపిఏ సర్కార్ అమలు చేసిన పథకాల పరిరక్షణకు ఉద్యమించాలని వివరించారు. ఈకార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మొనగారి రాజు, మండల బాధ్యుడు సుకేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాములు గౌడ్, గాడిపల్లి శీను, రమేష్ గౌడ్, సమీర్, నరసింహారెడ్డి, శివారెడ్డి, అజ్జర్ అజార్ తదితరులు పాల్గొన్నారు.

# అక్షర యోధుడు అలిశెట్టి ప్రభాకర్



వాస్తవం : వేములవాడ

నా మరణం చివరి చరణం కాదని సగర్వంగా ప్రకటించిన అక్షర యోధుడు అలిశెట్టి ప్రభాకర్ జయంతి, వర్ధంతి సందర్భంగా వేములవాడ మున్సిపాలిటీ పరిధిలోని శాత్రాజుపల్లిలో సోమవారం అలిశెట్టి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు విక్కుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ...కష్ట జీవి బతుకును సిరాలో నింపి అక్షరాలతో అగ్గి పుట్టించినోడు, కలంతో కవాతు చేసినోడు అలిశెట్టి ప్రభాకర్ అని, పెన్సిల్ తో బొమ్మలేసినా, పెన్నుతోకవిత్వం రాసినా అది ప్రజాపక్షమే, పాలకులను ప్రశ్నించడం, అన్యాయాన్ని ఎదిరించడం, సుత్తి లేకుండా సూటిగా చెప్పడం అలిశెట్టి ప్రభాకర్ మాదిరి మరొకరికి సాధ్యం కాదేమో అని అన్నారు. అన్యాయాలు, అక్రమాలను రెచ్చగొట్టేలా ఉద్వేగ్నంగా రచించి జగిత్యాల జైయాత్రను అలిశెట్టి ప్రభాకర్ ప్రారంభించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అలిశెట్టి రామచంద్రం, మహమ్మద్ సలీం, దాచారం నాగరాజు, గుడిసె మనోజ్, చందనం శ్రీనివాస్,పొన్నాల శ్రీనివాస్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల యువత క్రీడాల్లో రాణించాలి

### తిమ్మాపూర్ లో వాలీబాల్, చెస్ పోటీలను ప్రారంభించిన ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి



వాస్తవం : జగదేవపూర్

తిమ్మాపూర్ గ్రామంలో సంక్రాతి పండుగ సందర్భంగా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో సంక్రాతి ఆటల పోటీలు నిర్వహించారు అందులో భాగంగా ఈ రోజు వాలీబాల్, చెస్ పోటీలను ప్రారంబ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగదేవపూర్ ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి హాజరై వాలీబాల్, చెస్ టోర్నమెంట్ ను ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల యువత క్రీడాల్లో రానించాలి. క్రీడలు మానసిక ఒత్తిడి ని దూరం చేస్తాయని అన్నారు క్రీడాలవల్ల యువత కు ఫిట్నెస్ పెరుగుతుంది అన్నారు సెల్ ఫోన్ అందుబాటులో కీ వచ్చిన తర్వాత గ్రామీణ ప్రాతల్లో యువత ఆటలను మరచిపోయారు. ప్రతి రోజు గ్రామాల్లో ఉన్నా యువత కచ్చితంగా కొంత సమయం కేటాయించి ఆటలు ఆడాలని సూచించారు ఈ సంక్రాతి పండుగ సందర్భంగా వాలీబాల్, క్రికెట్, చెస్ మరియు ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నాము ఈ పోటీలలో తిమ్మాపూర్ గ్రామ యువత అందరు పాల్గొని విజవంతం చేయాలనీ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమం లో స్థానిక సర్పంచ్ పోసాన్ పల్లి రాజు ఎంపీవో ఖాజా మేహినొద్దీన్ ఉప సర్పంచ్ అక్కరాజు నాగరాజు, గ్రామ కార్యదర్శి విక్రమ్ వార్డు మెంబర్స్ వడ్లకొండ భార్గవి మహేష్, కొంతం,రాంచంద్రం తుప్పతి ప్రశాంత్,కిష్టయ్య,వీరబాత్తిని కుమార్, శ్రీశైలం నిర్వహణ కమిటీ సభ్యులు కృష్ణంరాజు స్వామి మురళి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశ మహోత్సవంలో ఆది శ్రీనివాస్



వాస్తవం : కోనరావుపేట

కోనరావుపేట మండలం పల్లిమక్త గ్రామంలో సోమవారం ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ వేడుకలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు.కొత్త ఇళ్లలో అడుగుపెడుతున్న కుటుంబాలకు నూతన వస్త్రాలు అందజేస్తూ, ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# వరిపంటలకు సకాలంలో సాగు నీరు అందించాలి

### ప్రజావాణిలో వినతి



వాస్తవం : చందుర్తి

వరిపంటపొలాలకు సకాలంలో సాగునీరు విడుదల చేయాలని కోరుతూ...భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో చందుర్తి తహసిల్దార్ భూపతి కి వినతి పత్రం సమర్పించారు. మండలంలోని నర్సింగాపూర్ గ్రామ రైతులకు మా గ్రామంలో ఎల్లంపల్లి కాల్వ ద్వారా గ్రావిటీ కెనాల్ కలదు. ఈ కెనాల్ ద్వారా స్థానికంగా ఉన్న చెరువులు నింపి రైతులను ఆదుకోవాలని కోరారు. ఇప్పటినుండి ఎండాకాలం అయిపోయే లోపల స్థానిక కాలువలో గాని అలాగే చెరువులు పూర్తిస్థాయిలో నింపినట్లైతే రైతులకు పండించిన పంట చేతికి రావడం జరుగుతుందని, కావున సంబంధించిన అధికారులతో మాట్లాడి త్వరగా కాలువ వచ్చి నీటితో నింపాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పెరుక గంగరాజు, కుంట పర్శరాములు, ఉప్పల అంజయ్య, ముప్పిడి సత్తయ్య, చింతకుంట శ్రీనివాస్, కట్ల రాజు, కట్ల నరేష్, ఉప్పుల నవీన్ కుమార్, మామిడాల శ్రీనివాస్, చిట్యాల రాజు, గడి కొప్పుల జీవన్, బండెల వెంకటేష్, రైతులు పాల్గొన్నారు.

# బాధితులకు సత్వర న్యాయం చేకూర్చాలి

**అట్రాసిటీ కేసులు త్వరితగతిన పరిష్కరించాలి**
**జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రాంచందర్**
**జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ గీతే, అధికారులతో సమీక్ష**
**శ్రీ భీమేశ్వర,శ్రీ బద్ది పోచమ్మ ఆలయాల్లో పూజలు**

వాస్తవం : వేములవాడ

ఎస్సీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు సత్వర న్యాయం చేకూర్చాలని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రాంచందర్ ఆదేశించారు. జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రాంచందర్ వేములవాడ పట్టణానికి సోమవారం రాగా, రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, జిల్లాఎస్పీ మహేష్ బి గితే, వేములవాడ ఏఎస్పీ రుత్విక్ సాయి లు పుష్ప గుచ్చం అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రీ భీమేశ్వర ఆలయ సమీపంలోని అతిథి గృహంలో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, జిల్లా ఎస్పీ మహేష్ బి గితే, వేములవాడ ఏఎస్పీ రుత్విక్ సాయి, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారులతో జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రాంచందర్ వివిధ పథకాలు, అట్రాసిటీ కేసులు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రాంచందర్ మాట్లాడుతూ.... ఎస్సీ అట్రాసిటీ కేసుల్లో ఎంక్వైరీ వేగంగా పూర్తి చేసి చార్జీ షీట్ వేస్తే బాధితులకు న్యాయంతో పాటు ప్రభుత్వ నిబంధనల మేరకు పరిహారం అందుతుందన్నారు. ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఎస్టీ పథకాల ప్రయోజనాలు అందిపుచ్చుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. వారి సమస్యలను జిల్లా యంత్రాంగానికి తెలియజేసేలా చూడాలని ఆదేశించారు. జిల్లాలోని ఎస్సీ సంక్షేమ హాస్టళ్లలో ఎంత మంది విద్యార్థులు చదువుతున్నారు? మెనూ, అంబేద్కర్ ఓవర్సీస్ విదేశీ విద్యా నిధి, కులాంతర వివాహాలకు ప్రోత్సాహకం పై ఆరా తీశారు. కులాంతర వివాహాలకు ఇటీవల ఇద్దరికి రూ. 2 లక్షల 50 వేల ఫిక్స్ బాండ్ లు అందజేశామని, అంబేద్కర్ ఓవర్సీస్ విదేశీ విద్యా నిధి కింద ఎనిమిది మంది విద్యార్థులకు ఒక్కొకరికి రూ.20 లక్షల చొప్పున మొత్తం రూ. 1కోటి 80 లక్షలు లబ్దిదారులకు అందించామని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడి దృష్టికి తీసుకువెళ్లారు. అన్ని ఎస్సీ సంక్షేమ రెసిడెన్షియల్ విద్యాలయాల్లో ప్రభుత్వ మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెడుతున్నామని, కాస్మొటిక్ చార్జెస్, యూనిఫాం, బుక్స్ అందిస్తున్నామని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు. శ్రీ భీమేశ్వర ఆలయంలో పూజలు జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రాం చందర్ భీమేశ్వర ఆలయానికి చేరుకోగా, అర్చకులు స్వస్తితో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్వామి వారికి రాం చందర్ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయనకు ఆలయ అర్చకులు ఆశీర్వచనం చేసి, స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం శ్రీ బద్ది పోచమ్మ అమ్మవారికి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ రమాదేవి, ఏఎస్పీ రుత్విక్ సాయి, వేములవాడ ఆర్ డి ఓ రాధా బాయి, తహసీల్దార్ విజయ ప్రకాశ్ రావు, ఇంఛార్జి ఎస్సీ సంక్షేమ అధికారి రవీందర్ రెడ్డి, ఏఎస్ డబ్ల్యూఓ విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

**యువతకి స్ఫూర్తి ప్రదాత స్వామీ వివేకానంద**
**జాతీయ యువజన అవార్డు గ్రహీతలు**
**రెండ్ల కళింగ శేఖర్, అలువాల విష్ణు**

వాస్తవం : రామడుగు

స్వామి వివేకానంద యువతకు స్ఫూర్తి ప్రదాత అని జాతీయ యువజన అవార్డు గ్రహీతలు రెండ్ల కళింగ శేఖర్, అలువాల విష్ణు లు అన్నారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని రామడుగు మండలంలోని వేదిర గ్రామ పంచాయతీ పరిధిలోని వేదిర ఎక్స్ రోడ్డు స్వామి వివేకానంద చౌరస్తా వద్ద గల స్వామి వివేకానంద జయంతి సందర్భంగా అయన విగ్రహానికి జాతీయ యువజన అవార్డు గ్రహీత అవార్డు అలువాల విష్ణు ఆధ్వర్యంలో మండలం లోని పలువురు ప్రజాప్రతినిధులను అధికారులు, యువజన సంఘాల ప్రతినిధులు పూల మాలలు వేసి నివాళులు అర్పించడం జరిగినది. అనంతరం నూతనంగా గెలిచిన యువజన సంఘాల ప్రతినిధులను చేనేత చాలువ, మరియు మొక్కను అందజేసి జాతీయ యువజన అవార్డు గ్రహీత అలువాల విష్ణు సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా జాతీయ యువజన అవార్డు గ్రహీతలు రెండ్ల కళింగ శేఖర్, అలువాల విష్ణులు మాట్లాడుతూ భారతదేశానికి ఆధ్యాత్మిక, సామాజిక, సాంస్కృతిక గర్వకారణమైన మహానుభావుడు స్వామి వివేకానంద అని వారు పేర్కొన్నారు. యువతే దేశ భవిష్యత్తు అని విశ్వసించిన స్వామి వివేకానంద, యువతలో ఆత్మవిశ్వాసం, ధైర్యం, క్రమశిక్షణ, దేశభక్తి పెంపొందించాలని తన బోధనల ద్వారా తెలియజేశారని వారు అన్నారు. "లేచిరండి మేల్కొనండి లక్ష్యాన్ని చేరే వరకు ఆగవద్దు" అన్న ఆయన సందేశం నేటికీ యువతకు మార్గదర్శకంగా నిలుస్తోందని వారు తెలిపారు. విద్య అనేది కేవలం ఉపాధి కోసం కాకుండా వ్యక్తిత్వ వికాసానికి, మానవ విలువల అభివృద్ధికి ఉపయోగపడాలని స్వామీజీ బోధించారని గుర్తు చేశారు. శారీరకంగా, మానసికంగా, నైతికంగా బలమైన యువతే బలమైన భారతదేశాన్ని నిర్మించగలదని ఆయన నమ్మకం అని వారు అన్నారు. ఈ సందర్భంగా దేశంలోని యువత అంతా స్వామి వివేకానంద ఆశయాలు, సిద్ధాంతాలను తమ జీవితాల్లో ఆచరణలో పెట్టాలని వారు పిలుపునిచ్చారు. సమాజ సేవ, పేదల అభ్యున్నతి, జాతీయ సమైక్యతకు యువత ముందుండాలని వారు కోరారు. స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకొని ప్రతి యువకుడు, యువతి దేశ నిర్మాణంలో భాగస్వాములై భారతదేశాన్ని విశ్వగురువుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రామడుగు ఎంపీఓ శ్రావణ్ కుమార్, సర్పంచులు శనిగరపు అంజన్ కుమార్, మోడీ రవి, మేకల మల్లీశ్వరి ప్రభాకర్ యాదవ్, రెండ్ల శ్రీనివాస్, ఉప సర్పంచ్లు, దుద్యాల రాజిరెడ్డి, కటకం మనీష్, యువజన సంఘాల సమితి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు అమీరశెట్టి భూమిరెడ్డి, ఎన్.ఎస్.ఎస్. జాతీయ ఇందిరా గాంధీ అవార్డు గ్రహీత రేండ్ల శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున్ వివిధ పార్టీల నాయకులు మరియు యువజన సంఘాల ప్రతినిధులు జవ్వాజి హరీష్, బొమ్మరి వేణి తిరుపతి, శనిగరపు అర్జున్ కుమార్, లేఖ రాజు, జవ్వాజి అజయ్, అలువాల శంకర్, నాగుల రాజశేఖర్, పోచంపల్లి నరేష్, శేవాళ్ళ అక్షయ్, కొడిమ్యాల రాజేశం, అంబటి వినోద్, , రెండ్ల అంజి, నేరెళ్ల మారుతి, పర్లపల్లి రాజు, నిట్టూ బీరయ్య, మహేష్, అశోక్ రెడ్డి, కిరణ్ తేజా, రేణికుంట బాపురాజు, మచ్చ రమేష్, గాధం మాణిక్యం, చంటి వెంకటేష్, మహేష్, అంజన్ కుమార్, స్వామి , శ్రీనివాస్, బాబు, గుంట సంజీవ్, జాడి చందు, తదితరులు పాల్గొన్నారు.




# శీతాకాల తైక్వాండో శిక్షణ తరగతులు

వాస్తవం : కోనరావుపేట

కోనరావుపేట మండలం మండలంలోని కనగర్తి గ్రామంలో శీతాకాలం టైక్వాండో ఉచిత శిక్షణ తరగతులు నిర్వహించినట్లు రాజన్న సిరిసిల్ల జిల్లా తైక్వాండో ప్రధాన కార్యదర్శి మంగళగిరి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ... బాలికలకు స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో శీతాకాలంలో ఉచితంగా తైక్వాండో తరగతులను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణలో బాలికలకు ఆపదలో నుంచి బయటపడే మెలకువలను, శారీరక దృఢత్వం మానసిక ధైర్యం తోపాటు క్రమశిక్షణ నేర్పించడం జరుగుతుందన్నారు. ఉచితంగా నిర్వహించే ఈ తరగతులకు బాలికలను పంపించి తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. ఈ తరగతులకు కరీంనగర్ తైక్వాండో జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్, మాస్టర్ రమ్య లు విచ్చేసి బాలికలకు ప్రత్యేకంగా శిక్షణను అందించారు. శిక్షణ తరగతులను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సందర్శించి బాలికలను అభినందించారు.



# బీసీ సర్టిఫికేట్ వివాదం ప్రజావాణిలో ఫిర్యాదు

వాస్తవం : కాటారం

కాటారం మండలం గుండ్రాతిపల్లి గ్రామపంచాయతీకి సంబంధించి ఇటీవల నిర్వహించిన సర్పంచ్ ఎన్నికల్లో తప్పుడు బీసీ కుల ధ్రువీకరణ పత్రం సమర్పించి గెలుపొందిన సర్పంచ్ అభ్యర్థిని వెంటనే పదవి నుంచి తొలగించాలని, అలాగే రెండవ స్థానంలో నిలిచిన గోనే ముకుందను సర్పంచ్‌గా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఈ రోజు ప్రజావాణి కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా కలెక్టర్‌కు తెలంగాణ రాజ్యాధికార పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్, గోనే ముకుంద,పార్టీ జిల్లా నాయకులు వినతిపత్రం సమర్పించారు.అనంతరం కలెక్టర్ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రవి పటేల్ మాట్లాడుతూ,గుండ్రాతిపల్లి గ్రామంలో ప్రస్తుత సర్పంచ్ అభ్యర్థి ఎన్నికల సమయంలో సమర్పించిన నామినేషన్ అఫిడవిట్, కుల ధ్రువీకరణ పత్రం తప్పుడు వివరాలతో కూడినవని ఆరోపించారు. ఈ అంశంపై జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులు తక్షణమే విచారణ జరిపి, తప్పుడు కుల ధ్రువీకరణ పత్రాన్ని ఆధారంగా చేసుకుని ఎన్నికైన సర్పంచ్ అభ్యర్థిత్వాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ



సందర్భంగా జిల్లా కలెక్టర్ స్పందిస్తూ, ఈ అంశంపై సమగ్ర విచారణ నిర్వహించి బాధితులకు న్యాయం చేస్తామని, అధికారులను తప్పుదోవ పట్టించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు రవి పటేల్ తెలిపారు.అలాగే, ఈ సమస్యను త్వరితగతిన పరిష్కరించని పక్షంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు తీన్మార్ మల్లన్న స్వయంగా భూపాలపల్లికి వచ్చి జిల్లా కలెక్టర్‌తో నేరుగా మాట్లాడతారని తెలిపారు. న్యాయం జరగకపోతే పెద్ద ఎత్తున ప్రజాపోరాటాలకు దిగుతామని, మీడియా ముఖంగా అధికారులను హెచ్చరించారుఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు, కార్యకర్తలు,వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# డే కేర్ సెంటర్ సేవలను వృద్ధులు వినియోగించుకోవాలి



### రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

### వర్చువల్ విధానంలో ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)

డే కేర్ సెంటర్ సేవలను వృద్ధులు వినియోగించుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రణామ్ పేరిట ఏర్పాటు చేసిన వృద్ధుల డే కేర్ సెంటర్ లను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్చువల్ విధానంలో సోమవారం ప్రారంభించగా, సిరిసిల్ల పట్టణంలోని సుభాష్ నగర్ లో ఏర్పాటు చేసిన వృద్ధుల డే కేర్ సెంటర్ ప్రారంభోత్సవానికి రాజన్న సిరిసిల్ల జిల్లాఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ..వృద్ధుల మానసిక ఉల్లాసం, భద్రత, సంరక్షణ లక్ష్యంగా ప్రణామ్ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం మల్టీ సర్వీస్ డే కేర్ సెంటర్ లను ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు.ఈ డే కేర్ సెంటర్లలో లైబ్రరీ, ఇండోర్ గేమ్స్, టీవీ సదుపాయంతో అందుబాటులో ఉంటాయని వివరించారు. వృద్ధులకు ఉచితంగా స్నాక్స్‌తో పాటు టీ అందిస్తారని తెలిపారు.అలాగే దిన పత్రికలు, పక్ష, మాస పత్రికలు, కథల పుస్తకాలు, మ్యాగజైన్ లు ఉంటాయని వివరించారు.ఈకార్యక్రమంలో జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, ఐఆర్ సిఎస్ జిల్లా అధ్యక్షుడు గుడ్ల రవి, సీనియర్ సిటిజన్ అసోసియేషన్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ జలపాల శంకరయ్య, జిల్లా అధ్యక్షుడు చేపూరి బుచ్చయ్య, సిరిసిల్ల ఆర్ డిఓ వెంకటేశ్వర్లు, జిల్లా సంక్షేమ శాఖ అధికారి పి లక్ష్మిరాజం,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి

### 122 దరఖాస్తులు స్వీకరణబి

### రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)

ప్రజావాణి కార్యక్రమంలో అందించిన దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంర్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు.రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రజల నుంచి 122అర్జీలు స్వీకరించి, వాటిని పరిశీలించి నిర్ధేత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు.దరఖాస్తులనుఆయా శాఖల అధికారులకు పంపారు. ప్రజావాణి కార్యక్రమంలో చేనేత జౌళి శాఖా 1 , సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ 1, డి.సెక్షన్ సూపరింటెండెంట్ 5, ఎడ్యుకేషన్ 5, ఉపాధి కల్పన శాఖ 6, మెడికల్ 1, పంచాయితీ రాజ్ ఇంజనీర్ 1, జిల్లా పంచాయితీ అధికారి 3, ఎక్సైజ్ 1, డీపీఆర్ఓ1, రిజిస్ట్రార్ ఆఫీస్ 2, డీఆర్ డీఏ ఆఫీస్ 10, రవాణా శాఖ 2, ఈ.సెక్షన్ సూపరింటెండెంట్ -- 3, టెంపుల్ ఈ.వో. 1, జి.సెక్షన్ సూపరింటెండెంట్ 1, హౌసింగ్ సెక్షన్ 10, ఇరిగేషన్ డివిజన్ 7కు 2,, సెస్స్ ఆ



ఫీస్ 3, ఎం పిడివో గంభీరావుపేట 2, మునిసిపల్ కమిషనర్, సిరిసిల్ల 4, మునిసిపల్ కమిషనర్ వేములవాడ 2, రెవిన్యూ డివిజనల్ ఆఫీస్, సిరిసిల్ల 5, రెవిన్యూ డివిజనల్ ఆఫీస్, వేములవాడ 4, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ 1, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ 2, తహశీల్దార్ బోయినపల్లి 5, తహశీల్దార్ చందుర్తి 2, తహశీల్దార్ ఇల్లంతకుంట 4, తహశీల్దార్ గంభీరావుపేట 7, తహశీల్దార్ కోనరావుపేట 4, తహశీల్దార్ ముస్తాబాద్ 2, తహశీల్దార్ రుద్రంగి 2, తహశీల్దార్ సిరిసిల్ల 3, తహశీల్దార్ తంగళ్ళపల్లి 5, తహశీల్దార్ వీర్నపల్లి 1, తహశీల్దార్ వేములవాడ 5, తహశీల్దార్ ఎల్లారెడ్డిపేట 3 మొత్తం122 దరఖాస్తులు స్వీకరించినట్లు ప్రకటించారు. ప్రజావాణిలో జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల ఆర్ డిఓ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన సర్పంచ్ ఉష సంతోష్ మేస్త్రి



వాస్తవం : మద్నూర్

కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల కేంద్రంలో సోమవారం నాడు క్రికెట్ టోర్నమెంట్ను గ్రామ సర్పంచ్ ఉషా సంతోష్ మేస్త్రి కుటుంబ సభ్యులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడలు శరీరకంగా ఎంతో ఉపయోగపడతాయని క్రీడలతో యువకుల కు ఎంతో ఆనందాన్ని కలిగిస్తాయని ఆయన తెలిపారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సలాబత్పూర్ ఆంజనేయస్వామి దేవాదాయ ధర్మాదాయ శాఖ పాలకమండలి చైర్మన్ రామ్ పటేల్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ధర సాయిలు, మాజీ ఎంపీటీసీ సభ్యులు కర్రే వార్ రాములు, సంగీత కుశాల్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బండి గోపి, గ్రామ పెద్దలు యువకులు, క్రికెట్ టోర్నమెంట్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# చింతలచెరువు వెంకటాద్రి, సీవీకే రావు ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలు

వాస్తవం : చర్ల

ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు, తమ్రాపత్ర గ్రహిత చింతలచెర్వు వెంకటాద్రి, ప్రముఖ సీనియర్ కాంగ్రెస్ నాయకులు సి వి. కె. రావు ట్రస్ట్ ద్వారా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం వీరాపురం గ్రామంలో హైకోర్టు న్యాయవాది ఎండోమెంట్ స్టాండింగ్ కౌన్సిల్ సి హెచ్ సతీష్ కుమార్ సుమారు 30, వేలు విలువగల నిత్యావసర సరుకులు మరియు రగ్గులు పంపిణీచేసారు. ఎన్నో సంవత్సరాల నుంచి తమ తాత తండ్రి పేరు మీద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పుట్టిన ఊరు కోసం ఎంతో కొంత రుణం తీర్చుకోవాలని ఉద్దేశంతో భవిష్యత్తులో ఈ సేవ కార్యక్రమాలు చేస్తున్నమని, భవిష్యత్తులో ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తానని తెలి



పారు.ఈ కార్యక్రమంలో చింతురి వెంకట్రావు , కొవ్వూరి వెంకట్రావు, కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ జనరల్ సెక్రెటరీ నల్లపు దుర్గ ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీమలమర్రి మురళి,తడికల లాలయ్య, గుండెపూడి భాస్కర్ రావు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఊరికి వెళ్తున్నారా ఇల్లు జాగ్రత్త

## రామకృష్ణాపూర్ పట్టణ ఎస్ఐ భూమేష్ ప్రకటన

వాస్తవం : రామకృష్ణాపూర్

ఈ సందర్భంగా రామకృష్ణాపూర్ ఎస్సై.. భూమేష్ పట్టణ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ రాబోయే సంక్రాతి పండుగ సందర్భంగా సెలవులను పురస్కరించుకొని సొంత ప్రాంతాలకు, బంధువుల ఇండ్లకి, విహార యాత్రలకు వెళ్లే ప్రజలు,మరియు అపార్టుమెంట్ వాసులు,దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఓ ప్రకటనలో తెలిపారు.దొంగతనాల నియంత్రణకు కోసం పోలీస్ డిపార్ట్మెంట్ తరుపున అన్ని చర్యలు చేపట్టామన్నారు. సిబ్బంది నిత్యం గస్తీ తిరుగుతున్నారని, అదేవిధంగా ఈ సమయంలో పట్టణ ప్రజలు సైతం పోలీస్ శాఖ వారి సూచనలు పాటిస్తూ, దొంగతనాలు అరికట్టేందుకు గాను సహకరించలనీ చెప్పూ,ఈ క్రింది సూచనలు పాటించాలని అన్నారు.పట్టణ ప్రజలకు తప్పనిసరిగా పాటించాల్సిన సూచనలు తెలియజేశారు. మీ విలువైన వస్తువులను జాగ్రత్తగా భద్రపరచండి, పండుగను సురక్షితంగా జరుపుకోండి. మీ ఇళ్లు సురక్షితంగా ఉన్నప్పుడే పండుగ సురక్షితం అనీ మరవద్దు.ఊరికి వెళ్లాల్సి వస్తే మీ విలువైన బంగారు, వెండి, ఆభరణాలు, డబ్బులు, బ్యాంక్ లాకర్లలో భద్రపర్చుకోండి. లేదంటే మీ ఇంట్లోనే రహస్య ప్రదేశంలో దాచుకోండి. బీరువా తాళాలను ఇంట్లో పెట్టవద్దు, అలాగే ఇతరులకు అందుబాటులో ఉంచరాదు





తమతో పాటే తీసుకెళ్లాలి.సెలవుల్లో బయటికి వెళుతున్నప్పుడు మీ ఇంటికి సెంట్రల్ లాక్ సిస్టమ్ ఉండే తాళం, సెక్యూరిటీ అలారం, మోషన్ సెన్సర్లు ఏర్పాటు చేసుకోవడం చాలా ఉత్తమం.తాళం వేసి ఊరికి వెళ్లాల్సి వస్తే తప్పనిసరిగా పోలీస్‌స్టేషన్ లో సమాచారం ఇవ్వండి. మేము, మీ యొక్క వివరాలు నమోదు చేసుకొని మీ ఇళ్లపై నిత్యం నిఘా ఏర్పాటు చేస్తాం.మీ వాహనాలను ఇంటి ఆవరణలోనే పార్కు చేసుకోండి. ద్విచక్ర వాహనాలకు తప్పనిసరిగా వీల్స్ లాక్ తో, చైన్స్ తో పోల్స్ లేదా చెట్లకు లాక్ వెయ్యడం మంచిది.నమ్మకమైన వ్యక్తులను, వారి మొబైల్ నంబర్స్, ఆధార్ కార్డు డీటెయిల్స్ వారి గురించి పూర్తి వివరాలు తెలుసుకొని మాత్రమే వాచ్ మెన్/ సెక్యూరిటీ గార్డ్/ సర్వెంట్ గా పనిలో నియమించుకోవాలి.మీ ఇంట్లో స్వీయ రక్షణ కోసం సీసీ కెమెరాలను అమర్చుకోవాలి. 1000 రూపాయలకు ఆన్లైన్లో సీసీ కెమెరాలు లభిస్తున్నాయి అవి ఏర్పాటు చేసుకోవడం వలన లక్షల రూపాయల విలువైన ఆస్తులకు రక్షణ ఉంటుంది. ఆన్ లైన్లో ఎప్పటికప్పుడు మొబైల్ లో మీ ఇంటిని, పరిసరాలను లైవ్/ ప్రత్యేక్షంగా చూసుకొవచ్చు. సెక్యూరిటీ సర్వేలైన్స్ కు సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయి.మీరు ఊరు వెళ్తున్నప్పుడు మీ పక్కింటి వారికి ఇంటి పరిసరాలను గమనించాలని చెప్పాలి. ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కర్టన్ వేయాలి.ఇంటిముందు,మరియు ఇంట్లో ఏదో ఒక గదిలో లైట్ వేసి ఉంచాలి.మీరు ఇంట్లో లేనప్పుడు పని మనుషులు ఉంటే రోజు వాకిలి ఊడ్వమని చెప్పాలి. ఇంటి ముందు చెత్త చెదారం, న్యూస్ పేపర్స్, పాలప్యాకెట్లు జమ కానివ్వకుండా చూడండి. వాటిని కూడా గమనించి నేరస్థులు దొంగతనాలకు పాల్పడే అవకాశం ఉన్నదనే విషయం గమనించగలరు.మీ కాలనీల్లో ఎవరైనా, కొత్తవ్యక్తులు లేదా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే, అవాంఛనీయ సంఘటనలు, కోళ్ల పందాలు, అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించినట్లయితే వెంటనే స్థానిక పోలీసు స్టేషన్ కు తప్పనిసరిగా సమాచారం ఇవ్వండి. లేదా డయల్ 100 కు కాల్ చేయండి.సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి.చట్టాన్ని ఎవరు అతిక్రమించినా వారు శిక్షాస్మృతికి అర్హులు అవుతారు. పట్టణ ప్రజలందరు తప్పనిసరిగా పోలీస్ శాఖ వారి సూచనలు పాటిస్తూ, దొంగతనాలను నియంత్రించడంలో సహకరించగలరనీ ఎస్సై.. భూమేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

# నో హెల్మెట్.. నో పెట్రోల్ అమలు సామాజిక బాధ్యత

**ప్రతి పెట్రోల్ బంక్ యజమానులు అమలు చేయాలి**

**ప్రతి బంక్‌లో ఫ్లెక్సీ లు ఏర్పాటు చేయాలి**

**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**హాజరైన జిల్లా ఎస్పీ మహేష్ బి గితే**

**రోడ్డు భద్రతా జాతీయ మాసోత్సవాల సందర్భంగా అవగాహన**

వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ప్రతి పెట్రోల్ బంక్ యజమానులు సామాజిక బాధ్యతగా నో హెల్మెట్.. నో పెట్రోల్ అమలు చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. రోడ్డు భద్రతా జాతీయ మాసోత్సవాల సందర్భంగా జిల్లా సమీకృత





కార్యాలయాల సముదాయంలో జిల్లాలోని పెట్రోల్ బంక్ యజమానులతో సోమవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ...దేశంలో గత ఏడాది 4,80,000 ప్రమాదాలు జరిగాయని, దానిలో 1,70,000 మంది ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. ప్రతి రోజు రోడ్డు ప్రమాదాల్లో 20 మంది మృతి చెందుతున్నారని వివరించారు. జిల్లాలో గత ఏడాది 290 ప్రమాదాలు జరిగాయని గుర్తు చేశారు.ప్రధానంగా రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువగా ప్రాణ నష్టం జరిగేది ద్విచక్ర వాహన దారులేకేనని తెలిపారు.రోడ్డు ప్రమాదాల కారణంగా కుటుంబాలు వీధిన పడుతున్నాయని, వాహనదారుడు క్రమశిక్షణతో వాహనలు నడపడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించుకోవచ్చని తెలిపారు. పెట్రోల్ బంక్ యజమానులు సామాజిక బాధ్యతగా నో హెల్మెట్ నో పెట్రోల్ అమలు చేయాలని, బంక్ లలో పని చేసే సిబ్బందికి ఈ సమాచారం చేరవేసి పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు.రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే మాట్లాడుతూ...ప్రతి బంక్ యజమానులు తమ బంక్‌లో నో హెల్మెట్ ..నో పెట్రోల్ ఫ్లెక్సీలు రెండు ఏర్పాటు చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణలో సహకరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్, పౌర సరఫరాల అధికారి చంద్ర ప్రకాశ్, డీఎం రజిత, తదితరులు పాల్గొన్నారు.

# మంథని నియోజకవర్గంలో కుల వివాదం!

వాస్తవం : కాటారం

బీసీ–ఎస్సీ–ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో కాటారం మండల కేంద్రంలో గాండ్ల (రెడ్డి గాండ్ల) అంశంపై పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంథని నియోజకవర్గ బీసీ--ఎస్సీ--ఎస్టీ జేఏసీ నాయకుడు చిట్యాల శ్రీనివాస్ మాట్లాడుతూ– మంథని నియోజకవర్గంలో స్థానిక ఎన్నికల్లో నకిలీ కుల ధ్రువీకరణ పత్రాలతో పోటీ జరుగుతోందని ఆరోపించారు.రెడ్డి గాండ్ల కులం నిజంగా వెనుకబడిన తరగతుల కులమా కాదా అనే అంశంపై కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం,





రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కమిషన్ ఏర్పాటు చేసి ప్రజలకు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. వెనుకబడిన తరగతుల కులమైతే వారికి ఆర్థికంగా బలహీన వర్గాల ధ్రువీకరణ పత్రాలు ఎందుకు జారీ చేశారో ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు.ఎన్నికల కోసమే కాంగ్రెస్, భారతీయ జనతా పార్టీ, భారత రాష్ట్ర సమితి పార్టీలు కలిసి ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ విభజించే ప్రయత్నం చేస్తున్నాయని విమర్శించారు. ఈ అంశంపై స్పందించకపోతే మంథని నియోజకవర్గం అంతటా ఉద్యమాలు చేపడతామని, రాబోయే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. ప్రజల శ్రేయస్సే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు.

# యువకులు స్వామి వివేకానందను స్ఫూర్తిగా తీసుకోవాలి

## ఇల్లంతకుంట గ్రామ సర్పంచ్ మామిడి రాజు



వాస్తవం : ఇల్లంతకుంట

ఇల్లంతకుంట మండల కేంద్రంలోని స్వామి వివేకానంద చౌరస్తా ఆవరణలో ఇల్లంతకుంట గ స్వామి వివేకానంద సేవా సమితి అధ్యక్షుడు మామిడి పర్శరాము ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 163వ జయంతి కార్యక్రమంలో ఇల్లంతకుంట గ్రామ సర్పంచ్ మామిడి రాజు, ఇల్లంత కుంట మండల ఉత్సవ సమితి అధ్యక్షుడు డాక్టర్ జగన్ మోహన్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగన్ మోహన్ రావు మాట్లాడుతూ... ఈ సంవత్సరము రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాలు జరుగుతున్న సందర్భంగా వివేకానందుని ఆదర్శంగా తీసుకొని రాబోయే రోజుల్లో యువ సమ్మేళనాలు జరుగుతాయి కనుక మండలంలోని యువకులందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఇల్లంతకుంట గ్రామ సర్పంచ్ మామిడి రాజు మాట్లాడుతూ గ్రామంలోని యువకులందరూ స్వామి వివేకానంద ను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ప్రపంచ దేశాలకు హిందూ సంస్కృతి, సాంప్రదాయాలను తెలియజేసిన మహోన్నతమైన వ్యక్తి స్వామి వివేకానంద అన్నారు. ఇనుప కండరాలు ఉక్కు నరాలు కలిగిన యువకులు భారతదేశానికి కావాలని, అలాంటి యువకులు దేశంలో ఉన్నట్లయితే భారతదేశ పరమ వైభవ స్థితి చేరుకుంటుందని కోరుకున్నారు. స్వామి వివేకానంద కోరుకున్నటువంటి కలలను మనమందరము సాకారం చేయాలని మనవి చేసుకుంటున్నాను. గ్రామంలోని యువకులు చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ స్వామి వివేకానంద ను ఆదర్శంగా తీసుకోవాలని కోరుతున్నాను. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట గ్రామ ఉప సర్పంచ్ మూగు నాగరాజు శర్మ ,ఇల్లంతకుంట గ్రామ పాలకవర్గం సభ్యులు,ఇల్లంతకుంట ఎస్సై సిరిసిల్ల అశోక్, ఆర్ఎస్ఎస్ జిల్లా పర్యావరణ సంయోజక్ బత్తిని ఆంజనేయులు, ఖండ కార్యవాహ తాటిపల్లి మహేష్,నార్ల రామ్ కిషన్, బొల్లం ధనుంజయ్,మధు పవన్ అమన్ అఖిల్ బీజేపి పార్టీ మండల అధ్యక్షుడు భూమల్ల అనిల్ కుమార్, నాయకులు బత్తిని స్వామి,మల్లేశం, ఒగ్గు నరసయ్య యాదవ్, కునబోయిన బాలరాజు, శివ నిఖిల్ మామిడి హరీష్ నరేష్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జాతర ఏర్పాట్లు పరిశీలన



వాస్తవం : కోనరావుపేట

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అనుబంధ దేవాలయమైన కోనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామ శివారు గుట్టపై వెలిసిన శ్రీ రామచంద్రస్వామి ఆలయంలో ఈనెల 18 న నిర్వహించే మాఘ అమావాస్య జాతర మహోత్సవానికి సోమవారం పరిశీలించారు. జాతర ఏర్పాట్లను చందుర్తి సిఐ జి వెంకటేశ్వర్లు, కోనరావుపేట ఎస్ఐ కె ప్రశాంత్ రెడ్డి, మామిడిపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ పన్నాల లక్ష్మారెడ్డి పరిశీలించారు. మాఘఅమావాస్య జాతర మహోత్సవానికి వేములవాడ, కోనరావుపేట, చందుర్తి మండలాల నుండి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉందని, వాటికి తగ్గట్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని గ్రామపంచాయతీ ప్రకటించింది. జాతర మహోత్సవానికి వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అధికారులు పర్యవేక్షణలో ఉన్నారు.

# మున్సిపల్ ఓటర్ జాబితా ప్రచురణ



వాస్తవం : సిరిసిల్ల

సిరిసిల్ల పురపాలక సంఘం పరిధిలోని 39 వార్డుల వారిగా తుది ఓటర్ల జాబితాలు ప్రజల పరిశీలనార్థం సోమవారం మునిసిపల్ కార్యాలయ నోటీస్ బోర్డుపై ప్రచురించబడినట్లు తెలిపారు. తుది వార్డు ఓటరు జాబితా ప్రకారం మొత్తం ఓటర్లు : 81,959 ఉంది, పురుషులు 39,942 మంది, మహిళలు 42,011, మంది, ఇతరులు 6 మంది. విడుదల చేసిన 39 వార్డుల ముసాయిదా ఓటర్ల జాబితా పైన (47) అభ్యంతరాలు , దరఖాస్తులు రాగా వాటిలో (12) ఎఫ్ ఆర్ ఓ , (37) మున్సిపల్ సిబ్బందిచే నిర్దిష్ట గడువులోపు పరిష్కారించి, సోమవారం తుది జాబితా రూపొందించడం జరిగిందని, ఇట్టి తుది జాబితను ప్రజల పరిశీలనార్థం జిల్లా కలెక్టరేటు కార్యాలయం, రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయశీ, తహసిల్దార్ కార్యాలయం, మున్సిపల్ కార్యాలయం లో ఉంచబడినని, రాష్ట్ర ఎన్నికల సంఘం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు తుది జాబితా పంపిణీ చేయబడునని తెలియజేశారు. పట్టణ ఓటర్లు అందరు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని కోరారు.

# మున్సిపల్ ఎన్నికల ఓటర్ జాబితా ప్రచురణ



వాస్తవం : వేములవాడ

ప్రచురణ నిమిత్తం రాష్ట్ర ఎలక్షన్ కమిషన్,రాష్ట్ర మున్సిపల్ శాఖ ఆదేశాల మేరకు వేములవాడ పురపాలక సంఘానికి సంబంధించిన ఫైనల్ ఓటర్ జాబితా ను వార్డుల వారీగా కార్యాలయ ఆఫీసు నోటీస్ బోర్డులో సోమవారం ప్రచురించారు. ఈ ఓటర్ జాబితా సంబంధించి కార్యాలయంలోని ఇన్ వార్డ్ యందు సంప్రదించగలరని సూచించారు.

# జైపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్ష పదవి ఇవ్వాలి

## మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామికి టేకుమట్ల కాంగ్రెస్ నేతల వినతి



వాస్తవం : జైపూర్

జైపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవిని టేకుమట్ల గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, మాజీ సర్పంచ్ మారుతి కి కేటాయించాలని మండలంలోని కాంగ్రెస్ నాయకులు కోరారు. ఈ మేరకు కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి గారిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, మారుతి గారు గత ఎన్నో సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తూ, పార్టీ బలోపేతానికి విశేషంగా కృషి చేశారని తెలిపారు. గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు పార్టీ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, ఎన్నికల సమయంలో పార్టీ అభ్యర్థుల విజయానికి తనవంతు పాత్ర పోషించారని పేర్కొన్నారు. ప్రత్యేకించి క్లిష్ట రాజకీయ పరిస్థితుల్లోనూ కాంగ్రెస్ పార్టీని వీడకుండా, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ పార్టీకి అండగా నిలిచారని నాయకులు తెలిపారు. మాజీ సర్పంచ్‌గాఎంపీటీసీ సింగిల్ విండో వైస్ చైర్మన్ గా పనిచేసిన అనుభవంతో పాటు, ప్రజలతో నిత్య సంబంధాలు కొనసాగిస్తూ కాంగ్రెస్ పార్టీపై విశ్వాసాన్ని పెంచడంలో మారుతి పాత్ర కీలకమని పేర్కొన్నారు. మారుతి చేసిన సేవలను పరిగణనలోకి తీసుకుని, జైపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవిని ఆయనకు అప్పగిస్తే పార్టీ మరింత బలోపేతం అవుతుందని, రానున్న ఎన్నికల్లో సానుకూల ఫలితాలు సాధించే అవకాశం ఉందని నాయకులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమం లో నాయకులు రాంచందర్తదితరులు పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద అడుగుజాడల్లో నడవాలి



వాస్తవం : దౌల్తాబాద్

స్వామి వివేకానంద అడుగుజాడల్లో నడవాలని సర్పంచ్ అనురాధ రమేష్ అన్నారు. సోమవారం మండల కేంద్రమైన దౌల్తాబాద్ తో పాటు ఆయా గ్రామాల్లో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి యువత స్వామి వివేకానంద ను ఆదర్శంగా తీసుకొని అన్ని రంగాల్లో ముందుండాలన్నారు. సమాజంలో చెడు మార్గాన్ని విడనాడి సన్మార్గమైన మార్గంలో ప్రజలు నడిచేలా కృషిచేసిన ఆయనను స్ఫూర్తిదాయకంగా తీసుకోవాలన్నారు. భారతదేశాన్ని ప్రేమించి దేశం మళ్ళీ తన ప్రాచీన ఔన్నత్యాన్ని పొందాలని ఆశించిన గొప్ప వ్యక్తి స్వామి వివేకానంద అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఆది బాలకృష్ణ, మాజీ సర్పంచ్ లు ఆది వేణుగోపాల్, నాయిని రాజగోపాల్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బీరన్న ఆలయాన్ని స్వంత ఖర్చులతో నిర్మిస్తా

## ఎన్నికల హామీని నెరవేర్చుతానని ఇందారం సర్పంచ్ ఫయాజ్ స్పష్టం



వాస్తవం : జైపూర్

జైపూర్ మండలం ఇందారం గ్రామంలో ఉన్న యాదవుల కులదైవమైన బీరన్న ఆలయాన్ని ఎన్నికల సందర్భంగా ఇచ్చిన వాగ్దానం మేరకు తన స్వంత ఖర్చులతో నిర్మిస్తానని గ్రామ సర్పంచ్ మహమ్మద్ ఫయాజ్ వెల్లడించారు. ఆదివారం గ్రామంలోని బీరన్న ఆలయాన్ని సందర్శించిన ఆయన, అక్కడ కూడిన గ్రామస్తులు, ఆలయ భక్తులతో మాట్లాడారు. ఎన్నికల్లో తనకు మద్దతుగా నిలిచిన ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని పేర్కొన్న సర్పంచ్ ఫయాజ్, ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని ఒక్కొక్కటిగా అమలు చేస్తానని స్పష్టం చేశారు. గ్రామాభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని, అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు. బీరన్న ఆలయం గ్రామ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలకు ప్రతీకగా నిలుస్తోందని, ఆ ఆలయ అభివృద్ధి తనకు ఎంతో ముఖ్యమని అన్నారు. ఆలయ నిర్మాణ పనులను త్వరలోనే ప్రారంభించి, భక్తులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రవి నాయకులు, పూన్నం జైన్ తదితర ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని సర్పంచ్ నిర్ణయాన్ని అభినందించారు. గ్రామాభివృద్ధికి ఇలాంటి నిర్ణయాలు ఆదర్శంగా నిలుస్తాయని వారు అభిప్రాయపడ్డారు.

# యువత క్రీడల్లో చురుగ్గా పాల్గొనాలి

## జూలపల్లి ఎస్సై సనత్ కుమార్ రెడ్డి



వాస్తవం : పెద్దపల్లి ఆర్ సీ

జూలపల్లి మండలం వెంకట్రావుపల్లి గ్రామంలో, నూతన సర్పంచ్ మచ్చ అరుణ - యాదగిరి ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి జూలపల్లి ఎస్సై సనత్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై గెలుపొందిన జట్టుకు కప్ అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ క్రీడలు కేవలం వినోదం మాత్రమే కాదు ఆరోగ్యకరమైన జీవన శైలిలో ముఖ్యమైన భాగం, ఇవి సంపూర్ణ వ్యక్తిత్వ వికాసానికి తోడ్పడుతాయని విద్యార్థులకు శారీరక,మానసిక,సామాజిక నైపుణ్యాలను పెంపొందించడంలో చాలా ముఖ్యమైన పాత్రను పోషిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో మచ్చ యాదగిరి, కొమ్ము ప్రసాద్ యాదవ్, పెద్దపూర్ సర్పంచ్ పొగరు శ్రీనివాస్, జూలపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పారకుల అనిల్, మాజీ ఎంపిటిసి కనుకుట్ల అంజయ్య, మాజీ సర్పంచ్ లు, గ్రామ ఉపసర్పంచ్, వార్డ్ మెంబర్లు వార్డ్ మెంబర్లు,నాయకులు గ్రామ ప్రజలు, యువకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# యువత క్రీడల్లో చురుకుగా పాల్గొనాలి

## క్రీడల పట్ల అవగాహన పెంచాలి
## రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తుంది
## పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు



వాస్తవం : పెద్దపల్లి ఆర్ సీ

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం నుండి స్థానిక అయ్యప్ప దేవాలయం వరకు యువతకు క్రీడల్లో అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో జిల్లా యువజన మరియు క్రీడా ప్రాధికార సంస్థ పెద్దపల్లి వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చీఫ్ మినిస్టర్ టార్చ్ ర్యాలీలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత క్రీడల్లో చురుకుగా పాల్గొనాలని కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడలను అనేక రకాలుగా ప్రోత్సహిస్తుందని అన్నారు. క్రీడల పట్ల అందరికీ అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో గ్రామీణ స్థాయి నుండి మండల స్థాయి వరకు, జిల్లా స్థాయి వరకు అలాగే రాష్ట్ర స్థాయి వరకు రెండోవ ఎడిషన్ చీఫ్ మినిస్టర్ కప్ 2025 ద్వారా టార్చ్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. టార్చ్ ర్యాలీ అనే నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా క్రీడల్లో యువత ముందుకు రావాలని తెలంగాణ రాష్ట్రం పేరును మరింత ముందుకు తీసుకెళ్లానే సంకల్పం గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన క్రీడా ప్రాధికార సంస్థ అధికారులు,జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు,మాజీ కౌన్సిలర్లు, యువత,పలు క్రీడా సంస్థల అధ్యక్షులు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వామి వివేకానంద 163 వ జయంతి



వాస్తవం : రామగిరి

స్వామి వివేకానంద 163 వ జయంతిని పురస్కరించుకొని,స్వామి వివేకానంద సింగరేణి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎస్ అండ్ పి స ఆర్జీ త్రీ ఆధ్వర్యంలో స్థానిక సెంటినరీ కాలనీలోని వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి ఉత్సవాలు నిర్వహించారు. అనంతరం గోదావరిఖని ఫైవ్ ఇంక్లైన్ ఏరియాలోని అమ్మ పరివార్ అనాథాశ్రమంలో ఈరోజు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బైరం సదానందం,ప్రధాన కార్యదర్శి పులిపాక రాజన్న,కారుపాకల సుధాకర్,తక్కల్ల రాములు,పొన్నం సదయ్య,మోరె శ్రీనివాస్,పోతరాజు శ్రీనివాస్,నీలగోపాల్ పాల్గొన్నారు.

# యువత క్రీడల్లో ముందుకు రావాలి



## పన్నూర్ గ్రామ సర్పంచ్ చిందం మహేష్

వాస్తవం : రామగిరి

యువతకు క్రీడలపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో జిల్లా యువజన,క్రీడా ప్రాధికార సంస్థ,పెద్దపల్లి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చీఫ్ మినిస్టర్ టార్చ్ ర్యాలీ సోమవారం పెద్దపల్లి నుండి కమాన్‌పూర్ మండలం మీదుగా రామగిరి మండలంలోని పన్నూర్ ఎక్స్ రోడ్డు వద్దకు చేరుకుంది. ఈ టార్చ్ ర్యాలీకి ఎంపిడిఓ శైలజా రాణి,పన్నూర్ గ్రామ సర్పంచ్ చిందం మహేష్,సూపరిండెంట్ ఉమేష్,ఇ.సి మౌనిక,సెక్రటరీలు ప్రేమలత, స్వప్న,సి.ఓ సత్యం,టి ఏ లు అఖిల,సుప్రియ,ఫీల్డ్ అసిస్టెంట్లు రాజాపూర్ గ్రామ సర్పంచ్ పుల్లెల భాగ్యలక్ష్మి కొమురయ్య ఉపసర్పంచ్ కలవేన శ్రీకాంత్ ముదిరాజ్ తదితరులు పాల్గొని క్రీడా జ్యోతి ర్యాలీకి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పన్నూర్ గ్రామ సర్పంచ్ చిందం మహేష్ మాట్లాడుతూ యువత క్రీడల్లో చురుకుగా పాల్గొనాలి. క్రీడల పట్ల అవగాహన పెంచుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను అనేక రకాలుగా ప్రోత్సహిస్తోంది. గ్రామీణ స్థాయి నుంచి మండల స్థాయి,జిల్లా స్థాయి,రాష్ట్ర స్థాయి వరకు రెండో ఎడిషన్ చీఫ్ మినిస్టర్ కప్ -- 2025 ద్వారా టార్చ్ ర్యాలీ నిర్వహిస్తూ యువతను క్రీడల వైపు ఆకర్షిస్తోంది. టార్చ్ ర్యాలీ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా యువత క్రీడల్లో ముందుకు రావాలి. తెలంగాణ రాష్ట్ర పేరును దేశ స్థాయిలో మరింత ముందుకు తీసుకెళ్లాలనే సంకల్పం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు ఉంది అని తెలిపారు.


జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల

ప్రకటనల కోసం సంప్రదించండి

8074124190



## ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు



వాస్తవం : తంగళ్ళపల్లి

రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండల కేంద్రం లోని వివేకానంద కాలనీలో స్వామి వివేకానంద జ యంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మ ండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ టోనీ, తంగళ్ళపల్లి గ్రామ సర్పంచ్ మోర లక్ష్మీరాజం, వ్యవసాయ మార్కె ట్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ నేరెళ్ల నర్సింగం, జిల్లా కాంగ్రెస్ పార్టీ యూత్ ఉపాధ్యక్షులు మునిగల రాజు, సీనియర్ నాయకులు పద్మశాలి సంఘం అధ్యక్షులు రాపల్లి ఆనందం ,మాజీ ఉప సర్పంచ్ పెద్దూరి తిరు పతి, మరియు నాయకులు, కాలనీ వాసులు తదితరు లు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను స్వీకరించిన అదనపు కలెక్టర్



### అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి అదనపు కలెక్టర్ డి.వేణు

వాస్తవం : పెద్దపల్లి జిల్లా ప్రతినిధి

సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా అద నపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ప్ర జల నుండి దరఖాస్తులను స్వీకరించారు.ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు,తదితరు లు పాల్గొన్నారు.

# మరణానంతరం కూడా వెలుగులు నింపిన బత్తుల వినయ్ కుమార్

### కుటుంబ సభ్యుల సాహసోపేత నిర్ణయంతో ఇద్దరు అంధులకు చూపు క్లబ్ డైరెక్టర్,మాజీ జడ్పీటీసీ గంట వెంకట రమణారెడ్డి



వాస్తవం : రామగిరి

మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచిన ఘటన సెంటినరీ కాలనీలో చోటుచేసుకుంది. సెంటినరీ కాలనీ కి చెందిన బత్తుల వినయ్ కుమార్ అనారోగ్యంతో మృ తి చెందగా,తమ అపారమైన దుఃఖాన్ని పక్కనబెట్టి ఆయ న కుటుంబ సభ్యులు తీసుకున్న నేత్రదాన నిర్ణయం స మాజానికి ఆదర్శంగా నిలిచింది.బత్తుల వినయ్ కుమార్ మరణానంతరం కూడా ఇతరుల జీవితాల్లో వెలుగులు నింపాలన్న ఉన్నత భావనతో తల్లి రాధమ్మ,అన్నయ్యలు శేఖర్,విద్యాసాగర్ కలిసి నేత్రదానం చేయాలని నిర్ణయి ంచారు.వారి నిర్ణయం మేరకు ఈరోజు లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ డైరెక్టర్,మాజీ జడ్పీటీసీ గంట వెంకట రమణారెడ్డిని సంప్రదించగా,ఆయన సదాశయ ఫౌండేషన్‌ను సంప్రదించి అన్ని ఏర్పాట్లు చేయించారు. సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎల్వి ప్రసాద్ హాస్పిట ల్ టెక్నీషియన్ ప్రదీప్ ఈరోజు నేత్రాలను విజయవం తంగా సేకరించగా, ఈ మహత్తర సేవ ద్వారా ఇద్దరు అంధులకు తిరిగి చూపు ప్రసాదించే అవకాశం లభించి ంది.తమ కుమారుడిని కోల్పోయిన విషాదంలోనూ,ఇత ర కుటుంబాల్లో ఆనందం నింపాలన్న వారి మనోధైర్యం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకంగా నిలిచింది.ఇలాంటి గొ ప్ప నిర్ణయం తీసుకున్న బత్తుల వినయ్ కుమార్ కుటుం బ సభ్యులను లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ ప్రతి నిధులు, సదాశయ ఫౌండేషన్ సభ్యులు హృదయపూ ర్వకంగా అభినందించి కృతజ్ఞతలు తెలిపారు.నేత్రదానం వంటి సేవలు సమాజంలో మరింత విస్తరించాలని వా రు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కొప్పుల గణపతి,వార్డు సభ్యురాలు రమ,కుటుంబ బం ధుమిత్రులు పాల్గొని కుటుంబ సభ్యుల ధైర్యాన్ని,మానవ తా భావాన్ని కొనియాడారు.

# అధికారం కోసం అబద్ధపు హామీలు

### గెలిచాక అమలుకాని కాంగ్రెస్ వాగ్దానాలు

వాస్తవం : చెన్నూర్ ఆర్సి

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ముందు ఇచ్చి న హామీలను సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ పూర్తిగా మరి చిపోయిందని, ప్రజలను మోసం చేస్తోందని కోటపల్లి మండల బీఆర్ఎస్ సోషల్ మీడియా విభాగం నాయకు డు బాపు నాయక్ తీవ్ర విమర్శలు చేశారు.రైతులు, యువత, మహిళలు, వృద్ధుల జీవితాలతో కాంగ్రెస్ ప్ర భుత్వం చెలగాటం ఆడుతోందని ఆరోపించారు. అధి కారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తవుతున్నా మహిళలకు ప్ర తి నెల ?2,500 ఇవ్వాలన్న హామీ ఇప్పటికీ అమలు కా లేదని పేర్కొన్నారు. అలాగే ఆసరా పెన్షన్ల పెంపు, బ కాయిల చెల్లింపులు, వృద్ధుల పెన్షన్లు, విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి అంశాల్లో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు.రావాల్సిన ?2,500 మహిళా చేయూ త, ఆసరా పెన్షన్లు ?4,000కు పెంచుతామని ఇచ్చిన హామీ కూడా నెరవేరలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్ర భుత్వం ప్రజలకు 420లా మోసం చేస్తోందని ఆరోపిం చారు.ఇక రైతులకు రైతుబం ధు ఇవ్వడానికి డబ్బులు లేవ ని ప్రభుత్వం చెబుతుండగా, ప్రజలకు ఉపయోగం లేని ఫేక్ ప్రచారాల కోసం మా



త్రం ఏకంగా రూ.3,0 00 కోట్లకు పైగా ఖర్చు చే స్తోందని ఆరోపించారు. ఇది పూర్తిగా ప్రజాధనాన్ని దు ర్వినియోగం చేయడమేనని మ ండిపడ్డారు.రైతులను ఆ దుకోవడంలో, హామీల అమలు లో విఫలమైన ఈ కా ంగ్రెస్ ప్రభుత్వం అసమర్థతకు ని దర్శనమని బాపు నా యక్ పేర్కొన్నారు. వెంటనే హామీల ను అమలు చేసి ప్రజలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో లక్ష పుష్పార్చన

వాస్తవం : చందుర్తి

ధనుర్మాసం పురస్కరించుకొని చందుర్తి మండలం మ ల్యాల గ్రామంలోని శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆల యం లో సోమవారం లక్ష పుష్పార్చన కార్యక్రమం ఆల య అర్చకులు కందాలై వెంకటరమణ చారి ఆధ్వర్యంలో మహా ఘనంగా నిర్వహించారు ప్రతి సంవత్సరం ధను ర్మాసంలో గోదా కళ్యాణం తో ముందు రోజు మూడు రోజులపాటు జరిగే ఉత్సవాలలో భాగంగా మొదటి రోజు లక్ష పుష్పార్చన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మాట్లాడుతూ... ఆల యంలో ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా



లక్ష పుష్పార్చన కార్యక్రమం నిర్వహించుతున్నామని

తెలిపారు అదేవిధంగా 13న మంగళవారం స్వామి వా రి ఆలయంలో సుదర్శన హోమం 14వ తేదీ బుధ వారం భోగి పండుగ రోజు శ్రీ గోదా రంగనాదుల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహిస్తా మని తెలిపారు ఈ కళ్యాణంతో ధనుర్మాసం ముగుస్తుం దని ఆలయ అర్చకులు అన్నారు ఈ కళ్యాణ కార్యక్రమా నికి గ్రామ ప్రజలు , భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కళ్యాణం తిలకరించి కార్యక్రమంలో పాల్గొ ని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ అర్చకులు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు

# ప్రపంచంతో పోటీ పడేలా మన విద్యార్థులను సిద్ధం చేయాలి

## యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణంపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించిన డిప్యూటీ సిఎం

వాస్తవం : పెద్దపల్లి జిల్లా ప్రతినిధి

సోమవారం హైదరాబాద్ నుంచి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం పై మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్,పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్,రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామ కృష్ణా రావు,టి.జి.ఈ.డబ్ల్యు.ఐ.డి.సి.ఎండి గణపతి లతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, టి.జి.ఈ.డబ్ల్యు.ఐ.డి.సి.అధికారుల కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సమావేశానికి పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష,అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యను అందించి పోటీ ప్రపంచంలో నిలబడేలా తీర్చిదిద్దే ఉద్దేశంతో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ప్రస్తుతం కొనసాగుతున్న ఎస్సీ,ఎస్టీ,బిసి రెసిడెన్షియల్ పాఠశాలలలా కాకుండా అందరికీ ఒకే చోట ఉమ్మడి కుటుంబంలా సకల సౌకర్యాలతో పాఠశాలలను ప్రతిష్టాత్మకంగా నిర్మించడం జరుగుతుందని,రాష్ట్ర వ్యాప్తంగా 79 పాఠశాలలు మంజూరు కాగా 76 పాఠశాలలకు టెండర్లు పూర్తి కాబడి 18 పాఠశాలల్లో పనులు మొదలు పెట్టడం జరిగిందని తెలిపారు.జిల్లాల కలెక్టర్లు ప్రతి వారం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణ పురోగతి పై సమీక్ష నిర్వహించాలని,ప్రతి నెలలో కనీసం ఒకసారి పాఠశాలల నిర్మాణాన్ని ప్రత్యక్షంగా తనిఖీ చేయాలని తెలిపారు.పాఠశాలలు నిర్మాణంలో ఉన్న చోట పని తీరు పురోగతి పై డాష్ బోర్డు ఏర్పాటు చేయాలని,తద్వారా ప్రభుత్వం ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవడం సులభతరం అవుతుందని తెలిపారు.జిల్లా కలెక్టర్లు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణంపై ప్రత్యేక చొరవ తీసుకొని, 2027-28 విద్యా సంవత్సరం నాటికి రాష్ట్రంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ అంశం పై జిల్లా కలెక్టర్లు అలసత్వం ప్రదర్శించకూడదని,పూర్తి స్థాయి నాణ్యత ప్రమాణాలతో పాఠశాలలు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలలో విద్యతో పాటు క్రీడలు,సమాజంలో సవాళ్లను ఎదుర్కొనే విధంగా పర్సనాలిటీ డెవలప్మెంట్ తదితర అంశాలలో విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ఈ సమావేశంలో సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.




# మక్తమహబూబ్‌పేట డివిజన్‌లో (టీ ఆర్ పి) నూతన కమిటీ ఏర్పాటు

## భారీగా పార్టీలో చేరికలు

తెలంగాణ రాజ్యాధికార పార్టీ (TRP) రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బండారి రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింగ్ ముదిరాజ్ , సురేష్ ముదిరాజ్ . మహిళా అధ్యక్షురాలు బండారు విజయలక్ష్మిఈ రోజు మక్తమహబూబ్‌పేట డివిజన్‌లో నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షుడిగా భట్టు రాజు ను నియమించారు.నూతనంగా నియమితులైన అధ్యక్షుడు భట్టు రాజు పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, డివిజన్ స్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తారని నాయకులు విశ్వాసం వ్యక్తం చేశారు.అలాగే ఈ కార్యక్రమంలో మక్తమహబూబ్‌పేట డివిజన్‌లో భారీ సంఖ్యలో ప్రజలు టిఆర్పి పార్టీలోకి చేరడం విశేషం. పార్టీలో చేరిన వారు పీ. సరోజమ్మ, పీవీ. రమణ, ఎస్‌కే. అలిసాబ్, కమ్మరి వెంకటలక్ష్మి, ఎస్‌కే. బిస్మిల్లా బేగం, పీ. విజయ్ కుమార్, పీ. మేఘన. తదితరులు పార్టీ సిద్ధాంతాలు, నాయకత్వంపై నమ్మకంతో వివిధ వర్గాలకు చెందిన మహిళలు, యువత ముందుకు వచ్చి పార్టీ కండువా కప్పుకొని అధికారికంగా టిఆర్పి పార్టీలో చేరారు.



# క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం




## ఆట ఆడిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

వాస్తవం : సిరిసిల్ల

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో లెక్కల సార్ మంకు రాజయ్య స్మారకార్థం సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా టీచర్స్ క్రికెట్ ప్రీమియం లీగ్ సీజన్ 5 ప్రారంభించారు.రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా పాల్గొని సరదాగా కాసేపు క్రికెట్ ఆడారు. క్రీడలు మానసకోల్లాసంతోపాటు దేహదారుఢ్యం పెరుగుతుందని ఆది శ్రీనివాస్ అన్నారు. మంకు రాజయ్య సేవలు చిరస్మరణీయమని ఆది శ్రీనివాస్ వెల్లడించారు. ఈకార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,ఉపాధ్యాయులు,క్రీడాకారులు పాల్గొన్నారు

# రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్‌లో పేరు నమోదు చేసుకోవాలి

## ఏవో సాయికిరణ్

వాస్తవం : దౌల్తాబాద్

డిజిటల్ పట్టా పాస్ బుక్ కలిగిన ప్రతీ రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్‌లో పేరు నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సాయి కిరణ్ అన్నారు.సోమవారం మాచిన్ పల్లి లో గ్రామ సర్పంచ్ బొక్కల నాగరాజు తో కలిసి ఏవో సాయికిరణ్ గ్రామంలో రైతులకు ఫార్మా రిజిస్ట్రేషన్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు రైతులకు అందాలన్న, సబ్సిడీ ఎరువులు, రూ. 2000 వేలు పీఎం కిసాన్ యోజన డబ్బులు రైతు ఖాతాలో జమ కావాలన్నా ఫార్మా రిజిస్ట్రేషన్ తప్పనిసరి అని రైతులకు తెలిపారు.రైతులు తమ ఆధార్ కార్డు, ఆధార్ కార్డు అనుసంధానించబడిన మొబైల్ తో సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద ఫార్మర్ రిజిస్టర్ నమోదు చేసుకోవాలని అన్నారు. ఆధార్ తో దేశంలోని ప్రతీ పౌరుని కి గుర్తింపు ఇచ్చినట్లుగానే ప్రతీ రైతుకు 11 నెంబర్లతో విశిష్ట సంఖ్య (యూనిక్ కోడ్ ) ని కేటాయించాలని కేంద్రం నిర్ణయించిందన్నారు. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటలైజ్ చేయాలని సంకల్పంతో కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఈ ప్రాజెక్టును చేపట్టినట్లు తెలిపారు. అనంతరం గ్రామంలో రైతులకు జూనియర్ కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఈఓ సరేష్ రెడ్డి రైతులు పాల్గొన్నారు.



కావలెను
నీతిని వీడకుండా
నిజాన్ని కప్పిపుచ్చకుండా
స్వామి చేయకుండా
ఉన్నది ఉన్నట్లుగా రాస్తూ
అనతికాలంలోనే
అశేష పాఠకాదరణ పొంది
రిపోర్టర్లు
జిల్లా ప్రతినిధులు
నిఖార్సయిన జర్నలిజానికి ప్రతీక
స్వతంత్ర పాత్రికేయానికి చిరునామాగా
నిలిచిన వాస్తవం డిజిటల్ మీడియాకు
రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో
పాత్రికేయులు కావలెను
కె.ఆర్
ప్రధాన సంపాదకులు
9618616110

# భీంగల్ మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం

**అక్రమ చర్చి, అక్రమ నిర్మాణ గోడను తొలగించాలి**

**అధికారుల తీరును నిరసిస్తూ రిలే నిరాహార దీక్ష చేపట్టిన వార్డు సభ్యులు, కాలనీవాసులు**

**రిలే నిరాహార దీక్షకు మద్దతు తెలిపిన బిజెపి ఇన్చార్జి మల్లి కార్జున్ రెడ్డి**



వాస్తవం : మోర్తాడ్ ప్రతినిధి

నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మున్సిపల్ అధికార నిర్లక్ష్య వైఖరిని, విధుల పట్ల చిత్తశుద్ధి లేకపోవడం పట్ల, భీంగల్ పట్టణంలోని మున్సిపల్ పరిధిలో గల పదవ వార్డు సభ్యులు సోమవారం రోజున అవినీతి అక్రమాల కట్టడాలపై, అక్రమ చర్చి కట్టడంపై నిరసిస్తూ పదిమంది వార్డు సభ్యులతోపాటు, కాలనీవాసులు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. రిలే నిరాహార దీక్ష చేపట్టిన వార్డు సభ్యులు, కాలనీ వాసులు మాట్లాడుతూ, వార్డులోని ఇంటి నంబర్ 1-9- లో అక్రమంగా చర్చి నిర్మించడమే కాకుండా, యదేచ్ఛగా అక్రమ చర్చిని కొనసాగిస్తు, మధ్య గల కాలాన్ని లో అక్రమ చర్చిలో ప్రార్థన చేయడం వల్ల కాలనీవాసులు నానా ఇబ్బందులకు గురవుతున్నారని, అంతే కాకుండా కాలనీలో గల రోడ్డు గుండా ప్రజలు నడిచే ప్రాంతంలో అక్రమ రహదారి గుండా అక్రమంగా గోడను నిర్మించాలని, దీంతో కాలనీవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ విషయమై ఎన్నోసార్లు మున్సిపల్ అధికారులకు విన్నవించినప్పటికీ, అక్రమ కట్టడాలను కూల్చివేసి, గతంలో మాదిరిగా యధావిధిగా పునరుద్ధరించాలని, కాలనీవాసులు పలుమార్లు విన్నవించినప్పటికీ, మున్సిపల్ అధికారులు ముడుపులు తీసుకోవడం వల్లే, పట్టించుకోవడం లేదని కాలనీవాసులు ఆరోపించారు. అధికారులు అక్రమ కట్టడాలపై చర్యలు చేపట్టకపోవడంతో నిరాహార దీక్ష చేపట్టాల్సి వచ్చింది అన్నారు. న్యాయపరంగా తమ కాలనీలో సౌకర్యాలు మెరుగుపడి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తమ సౌకర్యాల కోసం పోరాడుతున్నప్పటికీ, అధికారులకు మొరపెట్టుకుంటున్నప్పటికీ పట్టించుకోకపోవడం పట్ల విడ్డూరంగా ఉందని వార్డు సభ్యులు, కాలనీవాసులు పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు న్యాయం చేయకుంటే ఆమరణ నిరాహార చేపడతామని వారు హెచ్చరించారు. ఎన్నిసార్లు విన్నవించిన చర్యలు చేపట్టని మున్సిపల్ అధికారులపై జిల్లా అధికారులు చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. భీమ్గల్ మున్సిపల్ పట్టణ పరిధిలోగల పదో వార్డు సభ్యులు, కాలనీవాసులు నిరాహార దీక్ష అక్రమ కట్టడాలపై నిరసన వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో, బాల్కొండ నియోజకవర్గం బిజెపి పార్టీ ఇన్చార్జి నాయకులు ఏలేటి మల్లికార్జున్ రెడ్డి రిలే నిరాహార దీక్ష చేస్తున్న శిబిరాన్ని సందర్శించి,బైఠాయించి సంఘీభావం తెలియజేశారు. రిలే నిరాహార దీక్ష చేస్తున్న ప్రాంతాన్ని, శిబిరాన్ని భీంగల్ మున్సిపల్ కమిషనర్ గోపు గంగాధర్, భీంగల్ మండల తాసిల్దార్ షబ్బీర్ నిరాహార దీక్ష వద్దకు వెళ్లి, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీలో అక్రమంగా నిర్మించిన ప్రార్థన మందిరాన్ని, అక్రమ గోడను వెంటనే అక్రమ కట్టడాలను కూల్చి వేసి యధావిధిగా స్థితి కల్పించాలని వారు అధికారులకు విన్నవించారు. మున్సిపల్ అధికారి, తాసిల్దార్ లు కలిసి ఈ విషయమై ఆర్మూర్ సబ్ కలెక్టర్కు ఫోన్ ద్వారా విన్నవించారు. సబ్ కలెక్టర్ సైతం అక్రమ కట్టడాలు అయితే కూల్చివేయవచ్చని అధికారులకు సూచించారు. అధికారులు సైతం అక్రమ కట్టడాలను కూల్చివేసేందుకు జెసిబి ని తీసుకువెళ్లినప్పటికీ, మళ్లీ కూల్చి వేయకుండా అధికారులు జాప్యం చేయడం పట్ల, రిలే నిరాహార దీక్ష చేస్తున్న వార్డు సభ్యులు, కాలనీవాసులు, అక్రమ కట్టడాలను కూల్చి వేసే వరకు రిలే నిరాహార దీక్షను ఎన్ని రోజులైనా కొనసాగిస్తామని తెలియజేశారు. భీంగల్ మున్సిపల్ పరిధిలో పదవ వార్డు సభ్యులు అక్రమ కట్టడాల కూల్చివేతకై రిలే నిరాహార దీక్ష చేస్తున్న విషయాన్ని, బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జి బిజెపి పార్టీ నాయకులు ఏలేటి మల్లికార్జున్ రెడ్డి సందర్శించి,ఈ రిలే నిరాహార దీక్షలో బిజెపి ఇన్చార్జ్ నాయకులు ఏలేటి మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ, గత పది సంవత్సరాలుగా భీమ్గల్ మున్సిపల్ పరిధిలోగల కాలనీలో అక్రమ ప్రార్థన మందిరాన్ని, అక్రమ గోడను కూల్చివేయాలని, దీంతో కాలనీవాసులు నానా ఇబ్బందులకు గురవుతున్నారని, ఈ విషయమై ఎన్నోసార్లు మున్సిపల్ అధికారులకు, జిల్లా అధికారులకు కాలనీ వాసులు ఫిర్యాదులు చేసినప్పటికీ పట్టించుకోవడంలేదని, ఇప్పటికైనా జిల్లా ఉన్నత అధికారులు స్పందించి వెంటనే అక్రమ కట్టడాలను కూల్చివేసి, కాలనీ ప్రజలకు సౌకర్యం కల్పించి మెరుగుపరచాలని, లేనియెడల బిజెపి ఆధ్వర్యంలో తీవ్ర ఉద్యమాలను కొనసాగిస్తామని ఆయన హెచ్చరించారు.

# మున్సిపల్ ఎన్నికల పండుగ వచ్చేసిందోచ్

**కేతనపల్లి మున్సిపాలిటీ కమిషనర్ గద్దె రాజు ప్రకటన**

వాస్తవం : రామకృష్ణాపూర్

కేతనపల్లి మున్సిపల్ కమిషనర్ గద్దె రాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం, హైదరాబాద్ గారు జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా క్యాతనపల్లి మున్సిపాలిటీకి సంబంధించిన డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాను తేదీ 01.01.2026 న ప్రచురణ చేయడం జరిగింది. ఈ డ్రాఫ్ట్ జాబితా ప్రకారం మొత్తం ఓటర్ల సంఖ్య 29,785 కాగా, అందులో పురుష ఓటర్లు 14,761, మహిళా ఓటర్లు 15,023, తృతీయ లింగ ఓటర్లు 1గా ఉన్నారు.రాష్ట్ర ఎన్నికల సంఘం, హైదరాబాద్ గారు జారీ చేసిన నోటిఫికేషన్ మేరకు, డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాలో మార్పులు, వార్డు మ్యాపింగ్ మరియు ఇతర లోపాలకు సంబంధించి ప్రజలు, ఓటర్లు మరియు రాజకీయ పార్టీల నుంచి తేదీ 01.01.2026 నుండి తేదీ 11.01.2026 వరకు క్యాతన్పల్లి మున్సిపల్ కార్యాలయంలో అభ్యంతరాలను స్వీకరించడం జరిగింది. మొత్తం 645 అభ్యంతర పిటిషన్లు (ఒకటి లేదా బహుళ అభ్యంతరాలతో) సమర్పించినారు. స్వీకరించిన అన్ని అభ్యంతరాలను, నిబంధనలు మరియు మార్గదర్శకాల ప్రకారముగా జాగ్రత్తగా పరిశీలించి పరిష్కరించడం జరిగింది. అనంతరం క్యాతన్పల్లి మున్సిపాలిటీకి సంబంధించిన వార్డు వారీగా ఫైనల్ డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాను సిద్ధం చేసి తేదీ 12.01.2026 రోజున ప్రచురించడం జరిగింది. ఫైనల్



డ్రాఫ్ట్ జాబితా ప్రకారం మొత్తం ఓటర్ల సంఖ్య 29,731 కాగా, అందులో పురుష ఓటర్లు 14,732, మహిళా ఓటర్లు 14,998, తృతీయ లింగ ఓటర్లు 1 గా ఉన్నారు.అదేవిధంగా, డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాలో పొందుపరిచిన 54 మంది ఓటర్లు ఇతర మున్సిపాలిటీలు / గ్రామ పంచాయతీలకు చెందినవారిగా, సంబంధిత బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌ఓలు) ఇచ్చిన చిరునామాలు మరియు రాజకీయ పార్టీల అభ్యంతరాల ఆధారంగా గుర్తించడం జరిగింది. అందువల్ల, ఈ ఓటర్లను అన్‌మ్యాప్డ్‌గా గుర్తించి ఫైనల్ ఓటర్ల జాబితాలో చేర్చలేదు.ఈ విధంగా, ఫైనల్ ఓటర్ల జాబితాలో ఉన్న 29,731 మంది ఓటర్లు మరియు అన్‌మ్యాప్డ్‌గా ఉన్న 54 మంది ఓటర్లు కలిపి మొత్తం 29,785 మంది ఓటర్లు అవుతుండగా, ఈ సంఖ్య డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాలో ప్రకటించిన మొత్తం సంఖ్యకు సరిపోతుందని తెలిపారు.

# వీర రెడ్డి నగర్, మారుతీ నగర్‌లలో అభివృద్ధి పనుల పరిశీలన



వాస్తవం : మేడిపల్లి

గ్రేటర్ హైదరాబాద్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని 11వ డివిజన్ లో వీర రెడ్డి నగర్ కాలనీ లో కొనసాగుతున్న రోడ్లు, డ్రైనేజీ పనులను, మారుతి నగర్‌లో హెచ్‌ఎండిఏ నిధుల ద్వారా చేపడుతున్న పార్క్ డెవలప్మెంట్ పనులను బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ సందర్శించారు.ఈ సందర్భంగా పనుల నాణ్యత, పురోగతిపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పనులు వేగంగా,నాణ్యతతో పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల నర్సింహా రెడ్డి,మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,సీనియర్ వెంకటేష్ గుప్తా స్థానిక ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని త్వరితగతిన పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కాలనీ ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇసుక సొసైటీలో ఫోర్జరీ సంతకాలతో తీర్మానం చేసిన కమిటీ అధ్యక్షురాలు

## మెజారిటీ సభ్యత్వం గల సభ్యులకు న్యాయం చేయండి

### జీఎస్పీ నాయకులు పాయం సత్యనారాయణ

వాస్తవం : చర్ల

చర్ల మండల పరిధిలోని సుబ్బంపేట పంచాయతీలో భి ఎస్ రామయ్య నగర్ కాలనీ శ్రీ కొమరం భీమ్ ఆదివాసి మహిళా ఇసుక సొసైటీకి చెందిన కమిటీ సభ్యులతో కలిసి సోమవారం గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ సమావేశ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొసైటీ కమిటీ సభ్యులు 22 మంది ఉండగా ఈ22 కమిటీ సభ్యులతో మహాజన సభ నిర్వహించినట్లు తీర్మాన పుస్తకంలో ది20/01/2025. సంవత్సరంలో అని మళ్లీ పుస్తకంలో ది20/09/2020 సంవత్సరమును తేదీని దిద్ది అబశ్రీశ్రీ ది20/09/2024 సంవత్సరంలో అని రాసుకుని పోడియం బాయమ్మ. పొడియం మంగమ్మ.. పోడియం జ్యోతి సంతకాలను అధ్యక్షురాలే తీర్మానం పుస్తకంలో సంతకాలను ఫోర్జరీ చేసి దొంగ తీర్మానాలు చేశారని ఆరోపించారు.ఈ పాలకవర్గ కమిటీలో ఒక గిరిజనేతర మహిళ బద్ది రాధ ను నియమించారని. అలాగే గొల్లగూడెం సొసైటీలో ఉన్న ఒక సభ్యురాలను కొమరం భీమ్ సొసైటీలో చేర్చుకొని. 22 మంది కమిటీ సభ్యులకు సంబంధం లేకుండా 12 మంది తోనే వాళ్లకు ఏది నచ్చితే అదే చేస్తున్నారని . కొమరం భీమ్ సొసైటీలో మొత్తం సభ్యత్వం గల సభ్యులు 40 మంది ఉండగా అందులో 22 మందిని పాలకవర్గ కమిటీగా ఎన్నుకున్నారని అందులో మిగతా 27 మంది కి సభ్యత్వం లేదు మీకు ఓటు హక్కు లేదు అనే కారణంతో ఆ సొసైటీలో జరిగే కార్యక్రమాలు ఏమాత్రం మిగతా సభ్యులకి తెలియదం లేదని విమర్శించారు.ది 9 /10/2025 న జిల్లా కలెక్టర్ కి కొమరం భీమ్ ఆదివాసి మహిళ ఇసుక సొసైటీలో అనేక ఆరోపణలు మరియు మా సంతకాలను ఫోర్జరీ మరియు దొంగ తీర్మానాలలో కొట్టివేతలుగా తీర్మానం పుస్తకంలో ఉన్నాయని ఫిర్యాదు చేయగా. జిల్లా కలెక్టర్ క్షుణ్ణంగా మా యొక్క ఆవేదనను విన్నారని తక్షణమే విచారణ చేయిస్తానని హామీ ఇచ్చారని . కానీ డిసిఒ ఏమాత్రం జిల్లా కలెక్టర్ ఫిర్యాదును విచారణ చేయనీకుండా నెల తరువాత కొత్త కమిటీని ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారని అన్నారు.27 మంది సభ్యత్వం గల సభ్యులు 100 రూపాయలు మరియు సేరుదనం కింద 10. రూపాయలు. మొత్తం 110 రూపాయలు బ్యాంకులో డిపాజిట్ చేస్తే ఇప్పటికీ వాళ్ళకి రసీదులు ఇవ్వకుండా మాయ చేశారని ఆరోపించారు.డీ సి ఓ ఆఫీస్ నుండి విచారణకు వచ్చే అధికారులు అక్రమాలు మరియు అక్కడ జరిగే తీర్మానాలు ఫోర్జరీ సంతకాల పై మరియు తీర్మానం పుస్తకాలపై ఒరిజినల్ పుస్తకాలను విచారణ చేయకుండా మెజార్టీ సభ్యత్వం గల సభ్యులను ఏ మాత్రం పరిగణలోకి తీసుకోవడం లేదని ఆరోపించారు.శ్రీ కొమరం భీమ్ ఆదివాసి మహిళ ఇసుక సొసైటీలో మొత్తం సభ్యత్వం గల సభ్యులకు న్యాయం జరగకపోతే దశలవారీగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు.



# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే

## గ్రీవెన్స్ డే లో 23 ఫిర్యాదులు స్వీకరణ

### రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బిగితే

వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)

ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ మహేష్ బి గితే తెలిపారు.జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 23 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మహేష్ బిగితే మాట్లాడుతూ.....ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.



# గోదాదేవి కళ్యాణానికి ఆర్జీ శ్రీ జి.యంకు ఆహ్వానం



వాస్తవం : రామగిరి

రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో 14 వ తారీకు జరిగే శ్రీ శ్రీ సంతాన వేణుగోపాల స్వామి ఆలయంలో గోదాదేవి కళ్యాణానికి ఆర్జీ శ్రీ జి.యం సుంకర మధుసూదన్ కు కల్యాణ ఆహ్వాన పత్రిక అందజేసిన కల్వచర్ల సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి,అదేవిధంగా కల్వచర్ల అభివృద్ధి కోసం సింగరేణి సంస్థ సహకారంతో కల్వచర్ల గ్రామంలో ఉన్న పలు సమస్యలు,హైమాస్ లైట్ల ఏర్పాటు కోసం తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరడం జరిగింది.ఈ విషయంపై ఆర్జీ శ్రీ జి.యం సానుకూలంగా స్పందించారు.సమస్యల పరిష్కారానికి తమ వంతు సహాయం తప్పకుండా అందజేస్తానని చెప్పడం జరిగింది,అదేవిధంగా కల్వచర్ల గ్రామానికి నూతనంగా సర్పంచ్గా ఎన్నికైనసందర్భంగా వారికిఅభినందనలు తెలిపారు.

# మల్యాలలో ఘనంగా వివేకానంద జయంతి వేడుకలు

## నూతన పాలకవర్గానికి, ప్రతిభ చాటిన చిన్నారులకు సన్మానం

వాస్తవం : చందుర్తి

వేదాంత, యోగ, తత్వశాస్త్రాలతో అత్యంత ప్రభావం చూపించిన ఆధ్యాత్మిక గురువైన స్వామి వివేకానంద భారత ప్రజానికానికి కర్మయోగాన్ని, ప్రాచాత్య ప్రపంచానికి జ్ఞానయోగాన్ని మార్గదర్శనం చేసిన మహామనిషి భారతమాత, భరతజాతి గొప్పతనాన్ని ప్రపంచానికి తెలియజేసిన గొప్ప వ్యక్తి స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని చందుర్తి మండలం మల్యాల గ్రామంలోని వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో 163వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మొదటగా జ్యోతి ప్రజ్వలన చేసి విగ్రహానికి పూలమాల ధరించి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అఖండ భారత ఆధ్యాత్మిక పరంపరకు ప్రతినిధిగా అవతరించిన మహనీయుడు విశ్వనాథ్ దత్త – భువనేశ్వరి దేవి దంపతుల కుమారుడైన స్వామి వివేకానందుడని కొనియాడారు. జయంతిని పురస్కరించుకొని సేవా సమితి సభ్యులు నూతనంగా ఎన్నికైన గ్రామ పాలక వర్గాన్ని స్కూల్ లెవెల్ అంతర్జాతీయ స్థాయి క్రికెట్ కు ఎంపికైన బండపల్లి శివ సుధాన్ష్, వివిధ స్థాయిలో ప్రతిభ చూపిన విద్యార్థిని రిషిక,పులి కీర్తన లను ఘనంగా సన్మానించారు. ఇట్టి కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్షుడు బొడ్డు



కృష్ణ, చీఫ్ అడ్వైజర్ చెన్నమనేని మదన్ రావు, ఉపాధ్యక్షుడు లోకోజి సతీష్ కుమార్, సెస్ మాజీ చైర్మన్ అల్లాడి రమేష్, గ్రామ సర్పంచ్ మాందాల శారద, ఉప సర్పంచ్ అనపర్తి నరేష్ కుమార్, యూనియన్ బ్యాంక్ మేనేజర్ తిరుపతి, వార్డు సభ్యులు అర్షం లావణ్య, అర్షం అనూష, లింగాల శ్రీనివాస్, పాటి సుధాకర్, తూమ్ గణేష్, పాటి రేణుక, లక్కె సుదర్శన్, గుంటపల్లి నారాయణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ అబ్రహాం, కమిటీ సభ్యులు పత్తిపాక శ్రీనివాస్, దుర్వేటి రాజు, చందనపు శ్రీనివాస్, మూడపల్లి ముఖేష్, గొల్లపల్లి సాయి కృష్ణ, లింగంపల్లి మధుసూదన్,తోట శంకర్, కొదగంటి గంగాధర్,పీసరి వేంకటేష్, సాన జలందర్, గుర్రం నరేందర్, ఈర్లపల్లి రాజు ఎన్నం శ్రీకాంత్, పొంచెట్టి వెంకటేష్, గ్రామస్తులు,యువకులు, విద్యార్థులు,చిన్నారులు పాల్గొన్నారు.

# వ్యవసాయ అభివృద్ధి దానక్రాప్ సైన్సెస్ లిమిటెడ్ లక్ష్యం

## దానక్రాప్ సైన్సెస్ లిమిటెడ్ కంపెని ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు ముఖ్యఅతిథిగా దానక్రాప్ సైన్సెస్ లిమిటెడ్ కంపెని జనరల్ మేనేజర్ వి. శ్రీనివాస రెడ్డి




వాస్తవం : గజ్వేల్ ఆర్ సి

సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం అనంతరావుపల్లి గ్రామం లో దానక్రాప్ సైన్సెస్ లిమిటెడ్ కంపెని ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీ లో 60 మంది మహిళలు ఉత్సాహంగా పాల్గొని తమలోని కళా ప్రతిభను ప్రదర్శించారు. అందమైన రంగులతో పాటు ఆలోచింప చేసే విధంగా ముగ్గుల వేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దానక్రాప్ సైన్సెస్ లిమిటెడ్ కంపెని జనరల్ మేనేజర్ వి. శ్రీనివాస రెడ్డి పాల్గొని గ్రామ పంచాయతీ సర్పంచ్ సులోచన మల్లేష్ యాదవ్ పాలక వర్గాని మొదటగా సన్మానించి మాట్లాడారు... మన సంస్థ తిలో భాగమైన ముగ్గుల పోటీలో 60 మంది మహిళలు పాల్గొని తమ విశేషమైన ప్రతిభను చాటడం గొప్ప విషయం అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో విశేషమైన ప్రతిభను చూపుతున్నారని అన్నారు. ఇండియాలో దానక్రాప్ సైన్సెస్ లిమిటెడ్ కంపెని అతి పెద్ద కంపెనీ అని అన్నారు. వ్యవసాయ రంగం అభివృద్ధి మా లక్ష్యం అన్నారు. ఈ కంపెనీ న్యూట్రీనెంట్, పురుగు మందులు, బయో ఫర్టిలైజర్ వ్యాపారంలో గత 30 సంవత్సరల నుండి వ్యవసాయ రంగంలో రాణిస్తున్నామన్నారు. వ్యాపారంలో వచ్చిన లాభాల్లో 20 శాతం నిధులు నిరుపేదలకు, అమ్మ నాన్న లేని పిల్లలు, దివ్యాంగులు, పేద విద్యార్థులకు మెడిసిన్, ఇంజనీరింగ్ రంగాలలో రాణించడానికి ఉచితంగా పై చదువులు చదివిస్తున్నామని అన్నారు. కరోనా సమయంలో కూడా ఈ కంపని తరుపున ఎన్నో సేవ కార్యక్రమాలు నిర్వహించామని అన్నారు. ఇక ముందు ముందు కూడా గొప్ప గొప్ప కార్యక్రమాలు దానక్రాప్ సైన్సెస్ లిమిటెడ్ కంపెని తరుపున నిర్వహిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతిభావంతులైన మహిళలందరికీ మహిళలకు బహుమతులు అందసేశారు. గ్రామ సర్పంచ్ పాలకవర్గం జనరల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దానక్రాప్ సైన్సెస్ లిమిటెడ్ కంపెని జిల్లా ప్రతినిది టి చక్రపాణి, సర్పంచ్ సులోచన మల్లేష్ యాదవ్, ఉప సర్పంచ్, వార్డు మెంబెర్స్, మహిళ సంఘం సభ్యులు, మధు ఫర్టిలైజర్, స్వామి, సంతోష్, ఆశ, గ్రామ సెక్రెటరీ, గ్రామ పెద్దలు పాలుగొన్నారు.

# తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం 2026 డైరీ ఆవిష్కరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



వాస్తవం : అంతర్గాం

హైదరాబాద్ సచివాలయంలో ముఖ్యమంత్రి చేతుల మీద గా గెజిటెడ్ అధికారుల సంఘం దైనందిని ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామగుండం శాసనసభ్యులు మక్కాన్సింగ్, రాజ్యసభ సభ్యుడు అనిల్ యాదవ్ పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమం సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు ప్రధాన కార్యదర్శి శ్యామ్ ఉద్యోగుల సమస్యల గూర్చి విన్నవించి పరిష్కారం దిశగా ఆలోచించవలసిందిగా కోరినారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు తూము రవీందర్ పటేల్ ముఖ్య మంత్రి ని కలిసి పెద్దపల్లి జిల్లా ఉద్యోగుల సమస్యల గురించి విన్నపం చేశారు. వాటి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. అలాగే ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఇది మన ప్రభుత్వం అంటే మీరు మేము అనగా ఉద్యోగులందరూ కలిసి కలిసి పని చేస్తేనే రాష్ట్రం అభివృద్ధిలో ఉంటుంది. రాష్ట్ర అభివృద్ధి కోసం పాటుపడిన మిమ్ములను విస్మరించడం ఉండదని తప్పనిసరిగా మీ సమస్యలన్నీ తీరుస్తామని తెలుపుతూ మీరు చేపట్టిన ఈ కార్యక్రమంలో నేను ఏదో ఒక సమస్య పరిష్కరిస్తానని మీరు ఆశిస్తారు కాబట్టి ఇప్పుడే కరువుబత్యం ఫైల్ పై సంతకం పెట్టి ఇక్కడికి రావడం జరిగింది అని తెలిపారు. అందులకు కరతాల ధ్వనులతో ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలుపడం అయినది. కోటి రూపాయల ప్రమాద బీమాకు సంబంధించి త్వరలోనే ఉత్తర్వులు జారీ చేస్తామని తెలిపారు. ఆర్థిక సంవత్సరం మార్చి తర్వాత పెండింగ్ సమస్యల పరిష్కారానికి శ్రద్ద చూపుతామని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు కార్యదర్శులు సెంట్రల్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా కరీంనగర్ అధ్యక్ష కార్యదర్శులు ఖాళీ చరణ్, అరవింద్ రెడ్డి, జగిత్యాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కందుకూరి రవిబాబు, మామిడి రమేష్, సిరిసిల్ల అధ్యక్ష కార్యదర్శులు సమర్సేన్ జబీర్, పెద్దపెల్లి తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు తూము రవీందర్ పటేల్, రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్, అబ్దుల్ కలాం ట్రస్టు గౌరవ అధ్యక్షులు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# స్వామి వివేకానందని యువత స్ఫూర్తిగా తీసుకోవాలి

## కాసాల సర్పంచ్ కోటముల వెంకటేష్



వాస్తవం : హత్నూర

స్వామి వివేకానంద 163 వ జయంతిని పురస్కరించుకొని కాసాల గ్రామంలో ఆయన నిలువెత్తు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వెంకటేష్ మాట్లాడుతూ... యువత స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకొని అన్ని రంగాల్లో ముందుండాలన్నారు. సమాజంలో చెడు మార్గాన్ని విడనాడి సన్మార్గమైన మార్గంలో ప్రజలు నడిచేలా కృషి చేసిన ఆయనను స్ఫూర్తి దాయకరంగా తీసుకోవాలి అని అన్నారు. స్వామి వివేకానంద 1863లో కలకత్తాలో జన్మించి రాధాకృష్ణ పరమహంస శిష్యుడుగా చేరి ఆధ్యాత్మికంగా దేశంలో చికాగోలో హిందువుల గురించి మానవ జనన శైలి గురించి అనేక ఉపన్యాసాల వాదనల ద్వారా పరిచయం చేసి భారతదేశం గొప్పతనాన్ని విదేశాల్లో చాటిన మహనీయులన్నారు. ద్వారా యువకులకు స్ఫూర్తిగా నిలిచారు. యువత ఆయన స్ఫూర్తిగా తీసుకొని ఆయన అడుగుజాడలో నడవాలని తెలిపారు.. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు.. వార్డ్ మెంబర్ నాగేష్ గ్రామ పెద్దలు అందోల్ ఆమదయ్య, రాములు, టీచర్ ఆమదయ్య, కృష్ణ గ్రామ యువకులు ప్రభాకర్, మహేష్, సుధీర్, సుభాష్, నరసింహులు, కళ్యాణ్, పెంటయ్య, ప్రభాకర్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు



వాస్తవం : పెద్దపల్లి ఆర్ సీ

స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకొని బిజెపి పట్టణ అధ్యక్షుడు పెంజల రాకేష్ ఆధ్వర్యంలో పెద్దపల్లి పట్టణంలోని అమర్ చంద్ కళ్యాణ మండపంలో స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. బిజెపి పట్టణ అధ్యక్షులు పెంజర్ల రాకేష్ మాట్లాడుతూ యువతకు స్ఫూర్తి ప్రదాత, భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచమంతా చాటిన వ్యక్తి స్వామి వివేకానంద అని అన్నారు. ఈ దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తి యువతరం చేతుల్లోనే ఉన్నదని 100 ఏళ్లకు పూర్వమే చాటిన దార్శనికత స్వామి వివేకానంద జన్మదినాన్ని పురస్కరించుకొని భారతీయులు ప్రతి సంవత్సరం జాతీయ యువజన దినోత్సవంగా జరుపుకుంటారు అన్నారు. ఈ కార్యక్రమంలో తంగెడ రాజేశ్వరరావు, కావేటి రాజగోపాల్, వొళ్లే తిరుపతి, ఎర్రోళ్ల శ్రీకాంత్, ఉప్పు కిరణ్, గుడ్ల సతీష్, పోగుల రాజు, మోసంపల్లి శ్రీధర్, గాదాసి సతీష్, ముంజ రాజేంద్రప్రసాద్, శిలారపు మహేష్, మధుకరన్, కుక్క అంజి, సాయి, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేవాలయంలో బాంబ్ స్క్వాడ్ తనిఖీలు



వాస్తవం : వేములవాడ

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో సోమవారం బాంబ్ స్క్వాడ్ తనిఖీ నిర్వహించారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా పనులు ప్రారంభించిన నేపథ్యంలో ఆ ప్రాంతంలో పాటు శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో మెటల్ డిటెక్టర్ లతో క్షుణ్ణంగా తనకే నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు దర్శనం కోసం వస్తున్న నేపథ్యంలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా బాంబ్ స్క్వాడ్ బృందం తనిఖీ లునిర్వహించారు.

# సైబర్ నేరాలపై అవగాహన



వాస్తవం : వేములవాడ

వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో గ్రామాలలో సైబర్ నేరాలపై ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఎస్ ఐ వెంకట్రాజం వెల్లడించారు.గ్రామ గ్రామాన సైబర్ పోస్టర్లతో ప్రదర్శన, అంటివేత కార్యక్రమం నిర్వహించారు.ఆటో లకు పోస్టర్ లు అంటివేత డ్రైవర్లకు అవగాహన కల్పించారు.సైబర్ కా ఫుల్ స్టాప్ లో భాగంగా ఆరవ వారం చివరి రోజునైన సోమవారం సైబర్ నేరాల మీద అవగాహన కల్పించినట్లు వేములవాడ రూరల్ ఎస్ ఐ వెంకట్రాజం తెలిపారు.ప్రతీ పోలీస్ స్టేషన్ కి ఒక సైబర్ వారియర్ కానిస్టేబుల్ వున్నారు అని అదేవిదంగా వేములవాడ రూరల్ నుండి కానిస్టేబుల్ రాజశేఖర్ ఈ సైబర్ నేరాల పై విస్తృత అవగాహన కల్పిస్తున్నారని, ముఖ్యంగా ఓ టీ పి ఫ్రాడ్, డిజిటల్ అరెస్ట్, ఏ పి కే ఫైల్ స్కామ్, బెట్టింగ్ ఆప్స్, ఆన్ లైన్ షాపింగ్ స్కామ్, మహిళల రక్షణ కు సంబందించిన డేటింగ్ యాప్ మోసాలు, సైబర్ బుల్లీయింగ్, సైబర్ స్టాకింగ్, మ్యాట్రిమోనియల్ ఫ్రాడ్స్, సంబంధించిన నేరాలు వంటి అంశాలపై విద్యార్థులకు,ప్రజలకు సులభంగా అర్థమయ్యే విధంగా వివరించారు.సైబర్ నేరాల పట్ల ఎల్లప్పుడూ జాగ్రత్తగా ఉండాలని, అనుమానాస్పద లింకులు, కాల్స్, మెసేజ్‌లకు స్పందించకూడదని సూచించారు. ఏవైనా సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930 సైబర్ క్రైం హెల్ప్‌లైన్ నంబర్‌కు కాల్ చేయాలని, లేదాwww.cybercrime.gov.in వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని తెలిపారు.

# మాజీ జెడ్పీటీసి గోపగాని సారయ్య గౌడ్కు ప్రతిభ పురస్కారం అవార్డు



వాస్తవం : పెద్దపల్లి ఆర్ సీ

స్వామి వివేకానంద జయంతి సందర్భంగా వివేకానంద స్ఫూర్తి పురస్కాల సందర్భంగా హైదరాబాదులోని త్యాగరాజ గాన సభలో మాజీ మంత్రి వేణుగోపాల చారి, వకులభరణం కృష్ణమోహన్, మెజిస్ట్రేట్ టీ. నర్సిరెడ్డి, చంద్రమోహన్ చేతుల మీదుగా వివేకానంద స్ఫూర్తి పురస్కారం అందుకున్న మాజీ జెడ్పిటిసి గోపగాని సారయ్య గౌడ్.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ప్రతిరోజు అనునిత్యం ప్రజల్లో ఉండి వారి శ్రేయసుకు పాటు పడుతూ వారి అభ్యున్నతి కోసం శ్రమిస్తున్న గోపగాని సారయ్య గౌడ్ వివేకానంద స్ఫూర్తి పురస్కారం రావడం సంతోషకరమని, ఇకముందు మరెన్నో పురస్కారాలు రావాలని, పేద ప్రజల అభ్యున్నతికి కోసం పరితపించే సారయ్య గౌడ్ లాంటి వ్యక్తి మహనీయుడైన వివేకానంద స్ఫూర్తి పురస్కారం లభించడం చాలా సంతోషకరమని, కాల్వ శ్రీరాంపూర్ మండల ప్రజలకి కాక, పెద్దపల్లి నియోజకవర్గానికి వన్నెతెచ్చాడని, వక్తలు వారి ప్రసంగాల్లో సంతోషం వ్యక్తపరిచారు.

# ఆర్జీ త్రీ నూతన జిఎం కు టీబీజీకేఎస్ స్వాగత సత్కారం

## బొగ్గు ఉత్పత్తి కార్మికుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం

## జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్



వాస్తవం : రామగిరి

ఆర్జీ త్రీ రీజియన్ కు నూతనంగా జనరల్ మేనేజర్ గా వచ్చి బాధ్యతలు స్వీకరించిన సుంకర మధుసూదన్ ను తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆర్జీ త్రి ఉపాధ్యక్షులు నాగెల్లి సాంబయ్య నేతృత్వంలో సెంట్రల్ కమిటీ,డివిజన్ కమిటీ,ఓ.సి 1,ఓసి 2,అడ్ర్యాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్, సిహెచ్ పి పిట్ కమిటీల సభ్యులు ఘనంగా సత్కరించారు. సోమవారం సాయంత్రం సీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులంతా పూల బొకేలు అందించి శాలువాతో ఘనంగా సన్మానించి స్వాగత శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా జిఎం మధుసూదన్ మాట్లాడుతూ ఈ డివిజన్లో కంపెనీ నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించడమే కాకుండా అధిక ఉత్పత్తికి సైతం సమన్వయంతో కలిసికట్టుగా ముందుకు సాగుదాం అన్నారు.దీనికి బాధ్యతాయుతమైన కార్మిక సంఘంగా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం పూర్తి సహకారం అందించాలని కోరారు.నాణ్యతతో కూడిన బొగ్గును వెలికితీయడం తోపాటు కార్మిక సంక్షేమానికి సైతం పెద్దపీట వేసే విధంగా తగు చర్యలు ఉంటాయన్నారు.అనంతరం టీబీజీకేఎస్ ఆర్ జి త్రీ ఉపాధ్యక్షులు నాగెల్లి సాంబయ్య మాట్లాడుతూ ప్రస్తుత గుర్తింపు సంఘానికి ముందు పది సంవత్సరాలు గుర్తింపు సంఘంగా అనుభవం కలిగి కంపెనీ పురోభివృద్ధికి కార్మిక సంక్షేమానికి అనునిత్యం కృషిచేసిన సంఘంగా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఇకముందు కూడా బాధ్యతతో పని చేస్తూ కార్మికుల సమస్యలను తెలియజేస్తామన్నారు.బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలకు కార్మికులపై ఒత్తిడి లేకుండా రక్షణ తో కూడిన పని విధానాలను టీబీజీకేఎస్ స్వాగతిస్తుంది అని వివరించారు. గనులలో నివాస ప్రాంతాలలో ఉన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం బాధ్యతాయుతమైన సంఘంగా మీకు తెలియజేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ సంపత్ రెడ్డి,సెంట్రల్ కమిటీ నాయకులు పాశం శ్రీనివాస్,రెడ్డి,బోయినపల్లి శ్రీకాంతరావు,ఈసంపల్లి రమేష్,గట్టు శ్రీనివాస్, ఓసి ఫిట్ సెక్రెటరీలు వేముల రవిశంకర్,గిటుకు శ్రీనివాస్,బేస్ వర్క్ షాప్ పిట్ సెక్రెటరీలు చిప్ప సురేష్,భోగం పూర్ణాకర్,ఓసి అసిస్టెంట్ పెట్ సెక్రటరీలు వీరగోని సంతోష్ గౌడ్,సిహెచ్ శ్రీనివాస్,సీనియర్ నాయకులు టి ప్రవీణ్,సుద్దాల తిరుపతి,కుమ్మరి కుంట వెంకటేశం,మోసం రమేష్,అంబటి చిరంజీవి,పూజారి కిరణ్,గోపిడి శ్రీనివాస్ రెడ్డి,కొలిపాక రాజయ్య,పిట్టల సదయ్య,జగ్గాని యశ్వంత్, సందీప్ రెడ్డి,ఎం శ్రీనివాస్,గరిమిళ్ళ రవీందర్,తదితరులు పాల్గొన్నారు.

# యంగ్ ఇండియా సమీకృత గురుకులాల పనుల్లో వేగం పెంచాలి

## డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

## ప్రతి వారం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ పై సమీక్ష

## ప్రపంచంతో పోటీ పడేలా మన విద్యార్థులను సిద్ధం చేయాలి

## యంగ్ ఇండియా వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్



వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)

యంగ్ ఇండియా సమీకృత గురుకులాల పనుల్లో వేగం పెంచాలని, వచ్చే విద్యా సంవత్సరం నాటికి ప్రారంభించాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణంపై ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామ కృష్ణా రావు, టీజీఈడబ్ల్యూఐడీసీ ఎండీ గణపతితో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, టీజీఈడబ్ల్యూఐడీసీ అధికారుల కలిసి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క సోమవారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించగా, రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ...ప్రభుత్వం గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యను అందించి పోటీ ప్రపంచంలో నిలబడేలా తీర్చిదిద్దే ఉద్దేశంతో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ప్రస్తుతం కొనసాగుతున్న ఎస్సీ, ఎస్టీ, బిసి రెసిడెన్షియల్ పాఠశాలలా కాకుండా అందరికీ ఒకే చోట ఉమ్మడి కుటుంబంలా సకల సౌకర్యాలతో పాఠశాలలను ప్రతిష్టాత్మకంగా నిర్మించడం జరుగుతుందని, రాష్ట్ర వ్యాప్తంగా 79 పాఠశాలలు మంజూరు కాగా 76 పాఠశాలలకు టెండర్లు పూర్తి కాబడి 18 పాఠశాలల్లో పనులు మొదలు పెట్టడం జరిగిందని తెలిపారు. జిల్లాల కలెక్టర్లు ప్రతి వారం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పురోగతి పై సమీక్ష నిర్వహించాలని, ప్రతి నెల లో కనీసం ఒకసారి పాఠశాలల నిర్మాణాన్ని ప్రత్యక్షంగా తనిఖీ చేయాలని తెలిపారు. పాఠశాలలు నిర్మాణంలో ఉన్న చోట పని తీరు పురోగతి పై డాష్ బోర్డు ఏర్పాటు చేయాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవడం సులభతరం అవుతుందని తెలిపారు.కలెక్టర్ లు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణంపై ప్రత్యేక చొరవ తీసుకొని, 2027-28 విద్యా సంవత్సరం నాటికి రాష్ట్రంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ అంశంపై జిల్లా కలెక్టర్లు పూర్తిస్థాయి నాణ్యత ప్రమాణాలతో పాఠశాలలు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలలో విద్యతో పాటు క్రీడలు, సమాజంలో సవాళ్లను ఎదుర్కొనే విధంగా పర్సనాలిటీ డెవలప్మెంట్ తదితర అంశాలలో విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ఈసమీక్షలో రాజన్న సిరిసిల్ల జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్,జిల్లా విద్యాధికారి వినోద్ పాల్గొన్నారు.

# టాక్స్‌లు ఇక్కడ అభివృద్ధి అక్కడా ?

## ప్రజలకు జరిగే అన్యాయాన్ని సహించేది లేదు

## ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి

వాస్తవం : రాజేంద్రనగర్

అత్యధిక టాక్స్ లు కడుతున్న రాజేంద్రనగర్ ను ఏ మాత్రం టాక్స్ కట్టని ప్రాంతాలలో కలిపి అక్కడ అభివృద్ధి కొరకు కాంగ్రెస్ ప్రభుత్వం పడుతున్న తపన కుతంత్రం బట్ట బయలైందని చేవెళ్ల పార్లమెంట్ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి విమర్శలు చేశారు. సోమవారం రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని ఆరాంఘర్ చౌరస్తాలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన రంగారెడ్డి జిల్లా కోసం బిజెపి పోరుబాట కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్, కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్ తో కలిసి నిరసన దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండ విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజా వ్యతిరేక నిర్ణయాలతో కాంగ్రెస్ కు పాలనపై చిత్తశుద్ధి లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే దుర్మార్గపు విలీన ప్రక్రియను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. టాక్స్ లను ఇక్కడ వసూలు చేసి టాక్స్ లు కట్టని ప్రాంతాలలో అభివృద్ధిని చేయడమే ప్రభుత్వ పాలసీయా అని ప్రశ్నించారు. ప్రజలకు జరిగే అన్యాయాన్ని ఎట్టి పరిస్థితులలో సహించేది లేదని స్పష్టం చేశారు. అనంతరం రాజేంద్రనగర్ ఇన్చార్జి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... జిహెచ్ఎంసిలో మున్సిపాలిటీలను, మున్సిపల్ కార్పొరేషన్లను విలీనం చేస్తూ 150 డివిజనులను 300 లకు విభజన చేశారన్నారు. ఈ నోటిఫికేషన్ ను పూర్తిగా వ్యతిరేకిస్తున్నామన్నారు.



ముఖ్యమంత్రి ఇష్టపూర్వకంగా, కుట్రపూరితంగా ప్రజలను మోసం చేయాలనే సైబరాబాద్ లో ఉన్న రాజేంద్రనగర్ ప్రాంతాన్ని తీసుకెళ్లి హైదరాబాద్ లో కలిపారన్నారు. ప్రజల అభీష్టానికి తిలోదకాలు ఇచ్చారని మండిపడ్డారు. ప్రభుత్వ మెడలు వంచే విధంగా ఈరోజు ధర్నా కార్యక్రమం చేపట్టామని చెప్పారు. ప్రభుత్వం దిగిరాకపోతే ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నిద్రావస్థలో ఉన్నారని ఎద్దేవా చేశారు. ఓట్లు వేసి నాలుగు సార్లు గెలిపించి 20 సంవత్సరాలు రాజేంద్రనగర్ నియోజకవర్గం ప్రజలు ఎమ్మెల్యే హోదా కల్పించారని గుర్తు చేశారు. అందుకు ప్రతిఫలంగా ప్రజలకు ద్రోహం, అన్యాయం జరుగుతున్నా ఎమ్మెల్యే పట్టించుకోకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. నియోజకవర్గ అభివృద్ధి కొరకే పార్టీ మారి ఉంటే ముఖ్యమంత్రితో మాట్లాడి ప్రజలకు అన్యాయం జరగకుండా చూడాలని అన్నారు. ఇప్పటికైనా విలీన ప్రక్రియను ఆపకపోతే బిజెపి తరపున పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బిజెపి నాయకులు, రాజేంద్రనగర్ నియోజకవర్గం, డివిజన్ల బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎలక్ట్రానిక్ మీడియా డివిజన్ ప్రెస్ క్లబ్ ను ప్రారంభించిన ఐటి మంత్రి



వాస్తవం : మంథని

మంథని పట్టణ కేంద్రంలోని ఎలక్ట్రాన్ మీడియా డివిజన్ ప్రెస్ క్లబ్ ను సోమవారం ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో మీడియాకు కీలకపాత్ర ఉందని,ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో ఎలక్ట్రానిక్ మీడియా విశేషంగా కృషి చేస్తోందని అన్నారు.మీడియా స్వేచ్ఛను ప్రభుత్వం ఎల్లప్పుడూ గౌరవిస్తుందని,జర్నలిస్టుల సంక్షేమానికి తమ వంతు సహకారం అందిస్తామని మంత్రి శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు.మంథని డివిజన్ ఎలక్ట్రానిక్ మీడియా క్లబ్ ప్రారంభంతో మంథని ప్రాంతంలోని ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు ఒక వేదిక ఏర్పడిందని, ఇది మీడియా ఐక్యతకు,వృత్తి నైపుణ్యాల అభివృద్ధికి దోహదపడుతుందని క్లబ్ సభ్యులు అభిప్రాయపడ్డారు.ఈకార్యక్రమంలో మీడియా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జంజర్ల శంకర్,ఉపాధ్యక్షులు ఖాన్,ప్రధాన కార్యదర్శి మాచిడికి రజ్, కార్యదర్శి బండ లక్ష్మీనారాయణ,కోశాధికారి మాచిడి రాజేంద్రప్రసాద్,చిట్టి మిల్ల సంతోష్,శివప్రసాద్,రావి కడి సతీష్,గోపాల్,శ్రవణ్ కుమార్,సత్యనారాయణతో పాటు ప్రెస్‌క్లబ్ సభ్యులు,స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పీజేఆర్ సేవలు ఎనలేనివి

వాస్తవం : జూబ్లీహిల్స్

పిజేఆర్ అంటే ప్రతి పేదవాడి గుండెల్లో నిలిచిపోయిన ఒక ముఖ్య స్థానం. ఎంతోమందికి స్వార్థం లేకుండా నిస్వార్థంగా సహాయం చేసే స్వర్గీయ పి. జనార్దన్ రెడ్డి(పీజేఆర్ ) పుట్టినరోజు వేడుకలను సోమవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గం యూసఫ్ గూడ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ అభ్యర్థి అన్న అని పిలిస్తే నేనున్నా అని పలికే పి. సాయినాథ్ యాదవ్ తన తండ్రి అయిన పిజెఆర్ వీరాభిమాని, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కంటెస్టెడ్ కార్పొరేటర్ అభ్యర్థి పి. యాదగిరి యాదవ్ సమక్షంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ ను ముఖ్యఅతిథిగా ఆహ్వానించి యూసఫ్ గూడ సర్కిల్ లో ఉన్న పిజెఆర్ విగ్రహం వద్ద పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరిపారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న వి. నవీన్ యాదవ్ కు శాలువాతో ఘనంగా సన్మానించారు సాయినాథ్



యాదవ్. కార్యక్రమంలో డివిజన్ కి సంబంధించిన కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, పిజెఆర్ అభిమానులు పాల్గొన్నారు. సాయినాథ్ యాదవ్ ప్రత్యేకంగా తెప్పించిన కేకును కాంగ్రెస్ పార్టీ నాయకుల మధ్య కట

# యువతకు ఆదర్శం స్వామి వివేకానంద



బెజ్జంకి డిగంబర్

వాస్తవం : మంథని

స్వామి వివేకానంద163 వ జయంతిని పురస్కరించుకొని మంథని పట్టణంలోని బస్టాండ్ ఎదురుగా గల స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేయడం జరిగింది.ఈ సందర్భంగా స్వామి వివేకానంద స్టాచ్యూ ఫౌండర్ అండ్ చైర్మన్ బెజ్జంకి డిగంబర్ మాట్లాడుతూ స్వామి వివేకానందని యువకులు ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. భారత దేశ గొప్పతనాన్ని సంస్కృతిని ప్రపంచ వ్యాప్తం చేసింది స్వామి వివేకానంద అని పేర్కొన్నారు.చికాగోలో జరిగిన ప్రపంచ మత మహాసభల్లో హిందూ మత గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప వ్యక్తి స్వామి వివేకానంద అని తెలిపారు.స్వామి వివేకానంద మాటలు నేటి యువతకు గొప్ప మార్గదర్శకంగా ఉంటాయని ఆయనను ప్రతి ఒక్కరు కూడా ఆదర్శంగా తీసుకోవాలని,మంథని పట్టణంలో నేను ఈ విగ్రహం నెలకొల్పడాన్ని నా అదృష్టంగా భావిస్తున్నానని దీనికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది రగోతం రెడ్డి,సీనియర్ సిటిజన్ తాటి బుచ్చయ్య గౌడ్,మాజీ బిజెపి పట్టణ అధ్యక్షులు బూడిద తిరుపతి,విశ్వహిందూ పరిషత్ ఉపాధ్యక్షులు కొత్త శ్రీనివాస్,కొమురవెల్లి విజయ్ కుమార్, మంథని అధ్యక్షులు రావుల సతీష్,మేడగొని రాజమౌళి గౌడ్,బత్తుల సత్యనారాయణ,తూర్పాటి రాము,శ్రీనివాస్,ఆర్ఎస్ఎస్ నాయకులు కనుకుంట్ల స్వామి పాల్గొన్నారు.

# వివేకానంద ఆలోచనలు, ఆదర్శాలు యువతకు ప్రేరణ

వాస్తవం : సిరిసిల్ల

స్వామి వివేకానంద ఆలోచనలు, ఆదర్శాలు యువతకు ప్రేరణగా నిలుస్తాయని, యువత క్రమశిక్షణ, నైతిక విలువలు, సేవాభావంతో ముందుకు సాగాలని సిరిసిల్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు జూపెల్లి శ్రీనివాసరావు అన్నారు. సోమవారం సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంథాలయంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా జాతీయ యువజన దినోత్సవంను పురస్కరించుకుని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, రాజన్న సిరిసిల్ల ఆధ్వర్యంలో జిల్లా న్యాయ సేవాధికర సంస్థ అధ్యక్షురాలు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.నీరజ ఆదేశాలతో సీనియర్ సివిల్ జడ్జి, కార్యదర్శి పిలక్షణాచారి సమన్వయంతో న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు.ఈ కార్యక్రమం ద్వారా యువతలో చట్టపరమైన అవగాహన కల్పించడం, వారి హక్కులు-



బాధ్యతలపై అవగాహన పెంపొందించడం మరియు దేశ నిర్మాణంలో యువత పాత్ర ఎంత ముఖ్యమో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లోక్ అదాలత్ సభ్యులు, న్యాయవాదులు ఆడెపు వేణు, గుర్రం ఆంజనేయులు, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఇ జ్యోతి, పారా లీగల్ వాలంటీర్స్ లావణ్య, విక్రమ్, తదితరులు పాల్గొన్నారు.